సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
హైదరాబాద్
సోమవారం 02.03.2026
@mudranews mudratv
సంపుటి: 13 సంచిక: 130
పేజీలు: 12 వెల: రూ. 5



# ఖమేనీ శకం ఖతం!

## ఇరాన్ పై భీకర దాడి.. ఖమేనీతో పాటు కీలక నేతల మృతి

### 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్‌కు గట్టి షాక్

- సీఐఏ–మొస్సాద్ సంయుక్త వ్యూహం.. బంకర్లే లక్ష్యం
- అణు కార్యక్రమం నుంచి ప్రాక్సీ యుద్ధాల దాకా.. ఘర్షణల మూలాలు
- హిజ్బుల్లా, హమాస్, హుతీల మద్దతుతో ఇరాన్ వ్యూహాలు
- ట్రంప్ వ్యాఖ్యలు: 'ప్రపంచానికి న్యాయం జరిగింది'
- 36 ఏళ్ల పాలనకు ముగింపు.. ఖమేనీ యుగం ముగిసింది
- ఇరాన్‌లో వారసత్వ పోరు.. మొజ్తబా పేరు ముందంజలో
- ప్రతీకార హెచ్చరికలు.. యుద్ధ మేఘాలు మరింత ఘనీకరణ
- మూడో ప్రపంచ యుద్ధం భయం.. హోర్ముజ్ జలసంధి కీలకం

**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

దశాబ్దాల పాటు పశ్చిమాసియా రాజకీయాలను శాసించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ శకం ముగిసింది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన అత్యంత రహస్య దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, కీలక సైనిక నేతలు మరణించినట్లు అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ఈ పరిణామం అటు ఇస్లామిక్ దేశాల్లో ఆగ్రహాన్ని ఇటు అంతర్జాతీయ వేదికపై తీవ్ర ఉత్కంఠను రేపుతోంది.

**ఆపరేషన్ 'ఎపిక్ ఫ్యూరీ'.. పక్కా స్కెచ్‌తో అటాక్**

ఫిబ్రవరి 28, 2026 తెల్లవారుజామున టెహ్రాన్‌లోని ఖమేనీ నివాస సముదాయం 'లీడర్‌షిప్ హౌస్' లక్ష్యంగా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' జరిగింది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ, ఇజ్రాయెల్ సంస్థ మొస్సాద్‌లు అందించిన పక్కా సమాచారంతో ఈ దాడులు జరిగాయి.

..మిగతా 2లో



## సమాచార లోపంతోనే శారదా పీఠం భూములపై గందరగోళం

- పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునేందుకు మాకెలాంటి భేషజాలు లేవు
- మతాన్ని అడ్డు పెట్టుకొని మాపై ప్రతిపక్షాల దుష్ప్రచారం
- పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా ప్రభుత్వం: మంత్రి శ్రీధర్ బాబు

9



## పర్యాటకం, సంస్కృతి మేళవింపుతో సరికొత్త యాక్షన్ ప్లాన్

3

- తెలంగాణ కళలు, సంస్కృతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట: డిప్యూటీ సీఎం భట్టి.
- రామప్ప వంటి వారసత్వ కట్టడాలను కలుపుతూ ప్రత్యేక ప్రణాళికకు ఆదేశం.
- ప్రజల్లో చైతన్యం నింపేందుకు కళలే ప్రధాన ఆయువుపట్టు అని వెల్లడి.
- ఎల్బీ స్టేడియంలో ఘనంగా వాగ్గేయకారుడు భక్త రామదాసు జయంతి ఉత్సవాలు.
- కళాకారులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆర్థిక సహాయ సహకారాల భరోసా.

## తెలుగు భాష మన నాగరికతకు ఆత్మ: గవర్నర్ అబ్దుల్ నజీర్

- అమలాపురంలో 3వ గ్లోబల్ తెలుగు కాన్క్లేవ్ ముగింపు వేడుకలు
- మాతృభాషను కాపాడుకోవాలని గవర్నర్ పిలుపు
- తెలుగు ప్రజలను ఏకం చేయడంలో గ్లోబల్ కాన్క్లేవ్ లాంటి వేదికలు కీలకం

10

## గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారు అప్రమత్తంగా ఉండాలి: రేవంత్ రెడ్డి

- యుద్ధ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలు పాటించాలని సూచన.
- భారత రాయబార కార్యాలయాల హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలి.
- కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ.
- అత్యవసరమైతే ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు అధికారులకు ఆదేశాలు.
- తెలంగాణ వాసుల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ముఖ్యమంత్రి వెల్లడి.



4

## క్రియేటివిటీకి తప్పని 'మేకింగ్' కష్టాలు

- అసలైన ట్రైలర్ ఏదో, ఏఐ సృష్టించినదో గుర్తించలేక ప్రేక్షకుల్లో తీవ్ర గందరగోళం
- షూటింగ్ మొదలవ్వకముందే నటీనటుల ముఖాలు, వాయిస్‌లతో నకిలీ ప్రోమోల హల్‌చల్
- రాజమౌళి వంటి దిగ్గజ దర్శకులకు సైతం తప్పని వివరణలు.. మేకింగ్ వీడియోలే శరణ్యం
- ఏఐ కంటెంట్‌పై 'మేడ్ విత్ ఏఐ' లేబుల్ తప్పనిసరి చేస్తూ కఠినమైన ఐటీ నిబంధనలు
- సాంకేతికత అడ్వాన్స్‌డ్ అవుతున్న కొద్దీ భారీ బడ్జెట్ సినిమాలకు పెరుగుతున్న ముప్పు

2

## రియల్ ఎస్టేట్ బ్రోకర్ రాష్ట్రాన్ని నడుపుతున్నాడు

- మూసి దండి మార్చ్ లో మాజీ మంత్రి కేటీఆర్
- కొడంగల్ లో ఎఫ్టీఎల్లో ఉన్న రేవంత్ రెడ్డి ఇల్లు కూల్చే దమ్ముందా
- అధికార అహంతో పేదల ఇండ్లు కూలిస్తే, నీ కుర్చీ కూల్చే రోజులు దగ్గరలో ఉన్నవి రేవంత్
- నగరంలో బఫర్ జోన్ లో ఉన్న మంత్రుల ఇళ్ల సంగతి ఏమిటి
- బఫర్ జోన్ 50 మీటర్లు పెంచడానికి నీ అబ్బ జాగీరా

3



## నేను మాట నిలబెట్టుకున్నా.. కాంగ్రెస్ ను నిలదీయండి

- ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులేవి?
- హామీలిచ్చి మోసం చేయడంలో కేసీఆర్ ను మించిపోయిన రేవంత్ రెడ్డి
- గ్రామాలకు పైసలివ్వని కాంగ్రెస్ గాంధీ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడం సిగ్గు చేటు
- పంచాయతీ ఎన్నికలైన వెంటనే కేంద్రం గ్రామాలకు నిధులు మంజూరు చేసింది
- గ్రామాల అభివృద్ధి పనులకు నయాపైసా ఇయ్యని రాష్ట్ర ప్రభుత్వం
- వీళ్లా గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడేది
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్...
- గన్నేరువరంలో ఏకగ్రీవమైన పీచుపల్లి గ్రామానికి రూ.10 లక్షల ప్రోత్సాహకం అందజేసిన కేంద్ర మంత్రి



**ముద్ర, కరీంనగర్:**

బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం

..మిగతా 2లో



## భానుడి భగభగ


- రికార్డు స్థాయిలో నమోదవుతోన్న ఎండలు
- శనివారం గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,057 మెగావాట్లు నమోదు
- ఆదివారం 6,267 మెగావాట్లు నమోదు
- ఈ నెలాఖరు నుంచి వడగాలులు
- హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ అప్రమత్తంగా ఉండాలి
- ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

10

## యుద్ధ ఉద్రిక్తతలతో గల్ఫ్ దేశాలకు విమాన సర్వీసులు రద్దు


9

- ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో శంషాబాద్ నుంచి ప్రధాన సర్వీసుల నిలిపివేత
- దోహా, అబుదాబి, జెడ్డా వంటి నగరాలకు వెళ్లాల్సిన విమానాలు భారీగా రద్దు
- ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు వచ్చే ముందే స్థితిని సరిచూసుకోవాలని డీజీసీఏ సూచన
- గల్ఫ్‌లో ఉన్న తెలంగాణ వాసుల రక్షణపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరా
- ఏపీ వాసుల యోగక్షేమాలపై ఎన్నారై ప్రతినిధులతో మాట్లాడిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**ఇదీ ఏఐ ముద్ర**

స్వగ్రామానికి మల్లోజుల
45 ఏళ్ల తర్వాత పెద్దపల్లికి మాజీ మావోయిస్టు
కుటుంబ సభ్యుల ఆప్యాయ పలకరింపులు



సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
02.03.2026 సోమవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews





**2. కమల పండు జ్యూస్ (Orange Juice)**

ఇది విటమిన్ C కి మంచి మూలం, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలసటను తగ్గించి శరీరాన్ని తాజాగా ఉంచుతుంది.

# ఖమేనీ శకం ఖతం!

(మొదటి పేజీ తరువాయి)

ఖమేనీ తన కుటుంబ సభ్యులు, ఐఆర్‌జీసీ (ఐఆర్జీసీ) కీలక నేతలతో సమావేశమైన సమయంలో సుమారు 30 బంకర్ బస్టర్ భారీ బాంబులతో దాడి చేశారు. ఖమేనీ తప్పించుకోవడానికి ఉన్న అన్ని దారులను ముందుగానే మూసివేసి.. భూగర్భ బంకర్లను సైతం ఛేదించే అత్యాధునిక బాంబులను ప్రయోగించారు. ఈ దాడుల్లో ఖమేనీ కుమార్తె, అల్లుడు, కోడలు, మనవడు కూడా మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది.

**అసలు ఇరాన్ పై యుద్ధానికి కారణమేంటి?**

ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు.. యుద్ధ వాతావరణానికి దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న రాజకీయ, మతపరమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి.

**ఇరాన్ అణు కార్యక్రమం**

అమెరికా- ఇజ్రాయెల్ యొక్క అతిపెద్ద భయం ఇరాన్ అణుబాంబు తయారు చేయడం... ఇరాన్ అణు ఆయుధాన్ని కలిగి ఉంటే, అది తమ ఉనికికే ప్రమాదమని ఇజ్రాయెల్ భావిస్తుంది. ఎందుకంటే ఇరాన్ నాయకులు అనేకసార్లు "ఇజ్రాయెల్‌ను మ్యాప్ నుండి తుడిచివేస్తాం" అని బహిరంగంగా ప్రకటించారు. ఇరాన్ అణు సామర్థ్యాన్ని అడ్డుకోవడానికి అమెరికా అనేక ఆర్థిక ఆంక్షలు విధించింది. 2015లో జరిగిన అణు ఒప్పందం నుండి డొనాల్డ్ ట్రంప్ తప్పుకోవడంతో ఈ విభేదాలు మరింత ముదిరాయి.

**ప్రాక్సీ' యుద్ధాలు**

ఇరాన్ నేరుగా యుద్ధం చేయకుండా మధ్యప్రాచ్యంలోని వివిధ సాయుధ సమూహాలకు మద్దతు ఇస్తూ అమెరికా, ఇజ్రాయెల్ ప్రయోజనాలను దెబ్బతీస్తోంది. లెబనాన్ లోని హిజ్బుల్లా ఇజ్రాయెల్‌కు ఉత్తర సరిహద్దులో ఉన్న ఈ సంస్థకు ఇరాన్ ప్రధాన ఆర్థిక, ఆయుధ వనరులు సమకూరుస్తోంది. ఇక గాజాలో ఇజ్రాయెల్‌పై దాడులు చేసే హమాస్‌కు ఇరాన్ మద్దతు ఇస్తుంది.యెమెన్ లో హూతీలు ఎర్ర సముద్రంలో అంతర్జాతీయ



నౌకలపై దాడులు చేస్తూ అమెరికా వాణిజ్యాన్ని దెబ్బతీస్తున్నారు.ఇకఇరాక్ , సిరియా ఇక్కడ ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ మద్దతు ఉన్న గ్రూపులు తరచుగా దాడులు చేస్తున్నాయి..

**ప్రాంతీయ ఆధిపత్యం**

మధ్యప్రాచ్యంలోఎవరు బాస్? అనే పోరాటమే ఈ యుద్ధానికి మూలం. ఇరాన్‌లో 1979లో వచ్చిన ఇస్లామిక్ విప్లవం తర్వాత అక్కడ అమెరికా మద్దతు ఉన్న 'షా' పాలన అంతమైంది. అప్పటి నుండి ఇరాన్ అమెరికాను గ్రేట్ సైతాన్ అని, ఇజ్రాయెల్‌ను "లిటిల్ సైతాన్" అని పిలవడం ప్రారంభించింది. ఇరాన్ ఒక షియా ముస్లిం దేశం. సౌదీ అరేబియా వంటి సున్నీ దేశాలతో ఇరాన్ ఆధిపత్య పోరు నడుస్తోంది. ఇజ్రాయెల్ , అమెరికా.. సౌదీకి మద్దతుగా ఉండటం ఇరాన్‌కు నచ్చదు.

**ప్రస్తుతం యుద్ధం ఎందుకు తీవ్రమైంది?**

ఇటీవల ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఇరాన్ తన అనుబంధ సంస్థలైన హిజ్బుల్లా, హూతీలు ద్వారా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచింది. దీనికి ప్రతిచర్యగా ఇజ్రాయెల్, ఇరాన్ లోని కీలక నేతలను లక్ష్యంగా చేసుకుని హత మార్చింది.

**"న్యాయం జరిగింది": డొనాల్డ్ ట్రంప్ ప్రకటన**

ఈ ఆపరేషన్ విజయవంతం కావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. "ఇరానీయులకు, అమెరికన్లకు, ప్రపంచానికి న్యాయం జరిగింది" అని పేర్కొన్నారు. ఇరాన్ ప్రజలు తమ దేశాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఖమేనీ ఇక లేరని స్పష్టం చేస్తూ పశ్చిమాసియాలో కొత్త మార్పు రాబోతుందని సంకేతాలిచ్చారు.

**30 ఏళ్ల ఏకఛత్రాధిపత్యం.. ఆపై విషాదాంతం**

1989లో అయతొల్లా ఖొమైనీ మరణం తర్వాత సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన అలీ ఖమేనీ.. దాదాపు 36 ఏళ్ల పాటు ఇరాన్‌ను తన గుప్పిట్లో ఉంచుకున్నారు. యంతృత్వ పాలనతో సైన్యం, న్యాయ వ్యవస్థ , మీడియాపై పూర్తి నియంత్రణ సాధించారు. నిరసనకారులను కఠినంగా అణచివేయడంలో ఆయనపేరుగాంచారు. అమెరికాఇజ్రాయెల్ వ్యతిరేకత చూపించారు. తన హయాంలో పశ్చిమ దేశాలతో నిరంతరం ఘర్షణ వైఖరిని అవలంబించారు. ఖమేనీ మరణంతో ఇప్పుడు ఇరాన్ 'అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్' కొత్త నేతను ఎన్నుకోవాల్సి ఉంది. ఆయన కుమారుడు మొజ్తబా పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

**యుద్ధ మేఘాలు.. అంతర్జాతీయ ప్రభావం**

ఖమేనీ మరణవార్తతో ఇరాన్ వ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్ స్టేట్ టీవీ ప్రజెంటర్ కన్నీటి పర్యంతమవుతూ 40 రోజుల సంతాప దినాలను ప్రకటించారు. మరోవైపు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్ (ఐఆర్.జీసీ ) ప్రతీకారానికి సిద్ధమైంది. అమెరికా స్థావరాలు, ఇజ్రాయెల్ భూభాగాలపై భయంకరమైన దాడులు చేస్తామని ఇరాన్ ప్రకటించింది.

**భారత్‌లో ఆందోళన**

శ్రీనగర్ వంటి ప్రాంతాల్లో ఖమేనీ మద్దతుదారులు భారీ ర్యాలీలు నిర్వహించి అమెరికా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు, బంగారం ధరలు అమాంతం పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**భవిష్యత్తులో ఏం జరగవచ్చు?**

ఇది కేవలం రెండు దేశాల మధ్య కాకుండా లెబనాన్, సిరియా, యెమెన్ , ఇరాక్ దేశాలకు విస్తరించే ప్రమాదం ఉంది. ఇరాన్ ప్రపంచ చమురు సరఫరాలో కీలకమైన 'హోర్ముజ్ జల సంధి'ని మూసివేస్తే, ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇరాన్‌కు రష్యా , చైనా మద్దతు ఇచ్చే అవకాశం ఉండటంతో, ఇది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు.

ఈ దాడితో మధ్యప్రాచ్యంలో మూడో ప్రపంచ యుద్ధం మొదలైందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్ తన తదుపరి అడుగు ఎలా వేస్తుంది? అమెరికా తన రక్షణ కవచాన్ని ఎలా సిద్ధం చేసుకుంటుంది? అనేది ఇప్పుడు ప్రపంచం ముందున్న అతిపెద్ద ప్రశ్న.

# నెలకో టార్గెట్..

- **మూడు నెలల్లో మూడు దేశాలపై దాడులు.. తర్వాతి టార్గెట్!?**

అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్.. 2026లో నెలకొకరనిని టార్గెట్ చేస్తున్నాడు. ఏడాది పాలన పూర్తి కావడంతో తనలోని యుద్ధ కాంక్షను బయటపెట్టిన ట్రంప్ అమెరికా ప్రయోజనాల కోసం యుద్ధం చేస్తున్నాడు. యుద్ధాలు ఆపుతానని గద్దెనెక్కిన నేత.. జరుగుతున్న యుద్ధాలు ఆపకుండా.. కొత్త యుద్ధాలు మొదలు పెట్టాడు. జనవరి నుంచి మార్చి 1 వరకు ముగ్గురిని టార్గెట్ చేశాడు.

**వెనెజువెలాపై సైలెంట్ ఆపరేషన్..**

వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను ట్రంప్ ఈ ఏడాది జనవరిలో టార్గెట్ చేశాడు. వెనెజువెలాలోని ఆయిల్ నిల్వల కోసం ఆ దేశ అధినేతను సైలెంట్‌గా కిడ్నాప్ చేయించాడు. ఇక తమ దేశంలోకి డ్రగ్స్ అక్రమంగా సరఫరా చేస్తున్నాడని మెక్సికోకు చెందిన లార్డ్ ఎల్ మెంచోను ట్రాప్ చేసి ఫిబ్రవరిలో హతమార్చాడు. ప్రియురాలును ట్రాప్ చేసి మెంచోను హతమార్చారు. ఇక తాజాగా ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీని మట్టుబెట్టాడు. అణ్వాయుధాలు తయారు చేస్తున్నాడన్న సాకుతో ఇజ్రాయెల్‌తో కలిసి దాడులు చేశాడు. చివరకు హతమార్చాడు.

**యుద్ధం వెనుక రహస్యాలు**

ఈ టార్గెట్లు రాజకీయ, డ్రగ్స్, మతపరమైన తీవ్రవాదానికి చిహ్నాలు. అమెరికా ఇప్పుడు 'హిట్ లిస్ట్' రక్షణ, వాణిజ్య ఆధారాలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై దృష్టి పెడుతోంది. ఈ వ్యూహం ద్వారా వాసింగ్టన్ తన ప్రభావాన్ని పునరుద్ధరిస్తూ, ప్రత్యర్థులకు హెచ్చరికలు జారుస్తోంది.

**తర్వాతి లక్ష్యాలు..**

ఇక ట్రంప్ తర్వాతి లక్ష్యం ఉత్తర కొరియా అని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్ అణు కార్యకలాపాలు, మిస్సైల్ పరీక్షల కారణంగా దాడి చేసే అవకాశం ఉంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో రష్యాపైనా దాడికి అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు. రష్యాపై సైబర్ దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక తర్వాతి లక్ష్యం చైనా. చైనా - తైవాన్ ఉద్రిక్తతలు, దక్షిణ చైన సముద్రం వివాదాలు లక్ష్యంగా మారవచ్చు. మధ్యప్రాచ్యంలో హమాస్, హిజ్బుల్లా సంబంధాలు కొత్త టార్గెట్లకు దారి తీస్తాయి.అమెరికా దుందుడుకు చర్యలతో మిత్రరాజ్యాలకు ఇబ్బందులు లేకపోయినా.. ప్రత్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి విమర్శలు, వాణిజ్య యుద్ధాలు పెరిగే ప్రమాదం ఉంది. అమెరికా ఈ మార్గంలో స్వయం రక్షణను సాకుగా చూపుతోంది.

# మావోయిస్టుల కోరికలు వైరల్

ముద్ర డెస్క్ :

మావోయిస్టులతో సైద్ధాతికంగా విభేదించే వారు కూడా వాళ్లు అడవులకు వెళ్లి కష్టపడ్డారు. ఇబ్బందులు ఎదుర్కొన్నారు.. సిద్ధాంతం కోసం పోరాడుతున్నారు అన్న గౌరవం ఉండేది. వాళ్ల చేతుల్లో చనిపోయిన వారి కుటుంబాల్లో కూడా గౌరవం ఉండేది. అన్నల చేతుల్లో తమ వారు చనిపోయారని చెప్పుకోవడానికి సిగ్గుపడేవారు. అయితే తాజా లొంగుబాట్లు మనసుకు విచిత్రంగా అనిపిస్తుంది. ఎందుకంటే సరెండర్ అయిన వాళ్లు అన్నింటికన్నా ఎక్కువ బాధపడుతున్నది వారి కోరికలు చూసి. ఇంతకాలం ప్రజల కోసం పోరాడుతున్నామని చెప్పినవాళ్లు లొంగిపోయాక వ్యక్తిగత ప్రయోజనాలు కోరుకోవడం అందరికీ ఇబ్బందిగా అనిపిస్తుంది.

**ప్రస్తుత డిమాండ్లు ఇవీ..**

పూర్వ మావోయిస్టులు సిద్ధాంత విభేదాలతోనూ అడవుల్లో పోరాడారు, వారి కుటుంబాలు కూడా తల ఎత్తి నడిచేవి. ఇటీవల లొంగిన నేతలు మావోయిజం పతనాన్ని సూచిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డితో భేటీలో పేదల భూములు, సంక్షేమ పథకాలు అడగకుండా ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో లొంగిపోయిన మావోయిస్టులకు ఎక్కువ డబ్బులు ఇచ్చార.. మీరు తక్కువ ఇచ్చారని తెలిపారు. ఇది హింసాత్మక చరిత్రకు విలువ కట్టినట్టు కనిపిస్తూ, ప్రజల్లో నిరాశ కలిగిస్తోంది.

**పేదల సమస్యలు పక్కకు..**

లొంగుబాటు సమయంలో గిరిజనుల చదువు, ఆరోగ్యం, అభివృద్ధి గురించి ఉద్యమంలో కొనసాగామని చెప్పినవారు ఇప్పుడు తమకు మాత్రమే ఆరోగ్యశ్రీ, భద్రతా హామీలు కోరడం ఆశ్చర్యం కలిగిస్తుంది. పోలీసుల ముందు మావోయిజం ముగుస్తుందని చెప్పినా, తమ ప్రయోజనాలకు మొగ్గు చూపడం ఉద్యమాన్ని వ్యక్తిగత కోణంలోకి నడిపించింది. ఇది మొదటి సారి సామూహిక లొంగుబాటు ప్రకటనల్లో కనిపించిన మార్పు.

అమిత్ షా లక్ష్యంలో కొత్త పార్టీలు పెట్టుకోవడం, హింస చేసినవారు డబ్బు హక్కుగా అడగడం మావోయిస్టుల దిగజారుడును సూచిస్తోంది. ఒకప్పుడు మద్దతుగా నిలిచినవారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ, ప్రజల్లో 'ఇంతకు మా బాధ ఎందుకు' అనే ఆవేదన మొదలైంది. ఇది ఉద్యమం గత గొప్పతనాన్ని మరచిపోయేలా చేస్తోంది.

# బలూచ్ దెబ్బలకు పాకిస్తాన్ కు చుక్కలు

- **స్వతంత్రం కల బెలూచిస్తాన్ కు నెరవేరుతుందా?**

పాకిస్తాన్‌లో అతి పెద్ద రాష్ట్రం.. సుమారు 49 శాతం భూభాగం కలిగిన, రేర్ ఎర్త్ మినరల్స్ ఉన్న, బంగారు నిల్వలు ఉన్న రాష్ట్రం బలూచిస్తాన్. దశాబ్దాలుగా ఇక్కడి ప్రజలు, బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. పాకిస్తాన్ నుంచి విముక్తి కోసం పోరాడుతున్నాయి. ఈ పోరాటం ఇప్పుడు తుది దశకు చేరింది. ఆపరేషన్ హెచాఫ్ 2.0 కారణంగా పాకిస్తాన్ పాలన బలూచిస్తాన్‌లో దాదాపు కనుమరుగైంది. ప్రభుత్వ ఆదేశాలేవీ ఇక్కడ అమలు కావడం లేదు. మరోవైపు బలూచ్ లిబరేషన్ ఆర్మీ, ఆత్మాహుతి దళాలు పాకిస్తాన్ ప్రభుత్వం ఆస్తులను పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తున్నారు. సైనిక స్థావరాలు ధ్వంసం చేస్తున్నారు. ప్రధాన పట్టణాలను స్వాధీనం చేసుకుంటున్నారు.

**ఆపరేషన్ హెరాఫ్ 2.0..**

బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) చేపట్టిన ఆపరేషన్ హెరాఫ్ 2.0 మంచి ఫలితాలు ఇస్తోంది. దీంతో పాక్ పాలన పూర్తిగా బలహీనపడింది. బలూచ్‌లోని కీలక పట్టణాలు అయిన క్వెట్టా, గ్వాదర్, నోష్కి పట్టణాలు బీఎల్ఏ చేతిలోకి వచ్చేశాయి. ఈ మూడు పట్టణాలు పాకిస్తాన్‌కు కీలకమైనవి. అయినా వీటిని బీఎల్ఏ స్వాధీనం చేసుకుంది.

**రాష్ట్ర రాజధాని క్వెట్టా..**

బలూచ్ రాష్ట్ర రాజధాని క్వెట్టా చాలా కీకలమైనది. ఇక్కడి నుంచి చాలా ప్రాంతాలకు వెళ్లే రీజనల్ జంక్షన్. మరో ముఖ్య పట్టణం గ్వాదర్, ఇరాన్-ఆఫ్గాన్ జంక్షన్. మూడో పట్టణం నోష్కి. ఈ మూడు నగరాలు బీఎల్ఏ స్వాధీనంలోకి వచ్చాయి. పాక్ సైన్యం వెనకడుగు వేస్తోంది. రీజనల్ కనెక్టివిటీకి కీలకమైన ఈ ప్రాంతాలు ఇరాన్, సౌదీలకు సముద్ర మార్గాలను నియంత్రిస్తాయి. బీఎల్ఏ పకడ్బందీ దాడులతో రోడ్లు, రైల్వేలు, కమ్యూనికేషన్ వ్యవస్థలను ధ్వంసం చేస్తోంది.

**పాకిస్తాన్‌కు కీలకమైన రాష్ట్రం..**

బలూచిస్తాన్ పాక్ ఖనిజ శక్తి 55% కల్పిస్తుంది. క్రోమైట్, కాపర్, గోల్డ్ (రెకో డిక్‌లో 5.9 బిలియన్ టన్నులు), కోల్ (217 మిలియన్ టన్నులు) పుష్కలం. చైనా పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ పెట్టుబడులు గ్వాదర్‌లోనే ఎక్కువ. తాజా ఘర్షణలతో పెట్టుబడిదారులు వెళ్లిపోతున్నారు. ఇక బీఎల్ఏ డిజిటల్ పోరాటంతో సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు వైరల్ చేస్తూ ప్రజా మద్దతు పెంచుకుంటోంది. బీఎల్ఏ ఏకకాల దాడులు పాక్ ఆధిపత్యాన్ని లేకుండా చేస్తున్నాయి. రాజకీయ నాయకుడు అక్తర్ మెంగల్ 'బలూచిస్తాన్ చేజారిపోయింది' అని ప్రకటించారు. ఇది పాక్ విఘటనకు సూచిక. భారత్‌కు పాక్ దృష్టి ఆఫ్గన్, బలూచ్ సరిహద్దులకు మళ్లడానికి అవకాశం. చైనా ఎకనామిక్ కారిడార్ ప్రమాదంలో పడింది.

# నేను మాట నిలబెట్టుకున్నా.. కాంగ్రెస్ ను నిలదీయండి

(మొదటి పేజీ తరువాయి)

మండలంలోని పీచుపల్లి, కోహెడ మండలంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఈరోజు ఆయా గ్రామ పంచాయతీలకు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ "భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేస్తా. అయినా కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే. ఎందుకంటే గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. వీటితోపాటు ప్రజల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా." అని పునరుద్ఘాటించారు. అనంతరం పీచుపల్లికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధుల సర్క్యులర్ కాపీని అందజేయడంతోపాటు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.


"బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేను నిలబెట్టుకున్నా. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తానని ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో పంచాయతీకి 10 లక్షల చొప్పున మొత్తం 120 కోట్ల 30 లక్షల రూపాయలు ఇవ్వాలి. కానీ ఇంత వరకు నయాపైసా ఇయ్యలే." అని ఆ ప్రకటనలో



పేర్కొన్నారు.

"హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారు. కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షలదాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే... దాదాపు 2 వేలకుపైగటా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవమయ్యాయి. కానీ చిల్లిగవ్వ ఇయ్యలే. ఈ రెండు పార్టీలు దొందూ దొందే. ప్రోత్సాహక నిధులు ఎందుకు ఇవ్వడం లేదనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలను కోరుతున్నా." అని పిలుపునిచ్చారు.

'రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదు. మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులివ్వాలని తిరిగి తిరిగి ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలే. ఈ ప్రభుత్వం అదే బాటలో నడుస్తోంది. బీజేపీ పోరాటాలకు, మాజీ సర్పంచుల ఆందోళనలకు తలొగ్గి వాయిదాల పద్ధతిలో పైసలిచ్చేందుకు ముందుకొచ్చింది. మాజీ సర్పంచుల బిల్లులు సరే... గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసలేవి? కేంద్రం ఇప్పటి వరకు పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా దాదాపు వెయ్యి కోట్లకుపైగా నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. వీళ్లా గ్రామ స్వరాజ్యం.. గాంధీ ఆశయాల గురించి మాట్లాడేది?' అని ఆ ప్రకటనలో విమర్శించారు.





# కష్టపడ్డా క్రెడిట్ అంతా ఏఐ ఖాతాలో!

ఏఐ కారణంగా చిత్ర పరిశ్రమలో ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయో తెలిసిందే. సెలబ్రిటీల పాలిట శాపంగా మారింది. అశ్లీల మార్ఫింగ్ వీడియోలతో అదంతా ఫేక్ అని వివరణ ఇచ్చుకోవాల్సిన పరిస్థితులు హీరోయిన్లకు ఎదుర వుతున్నాయి. ఏఐ ఆరంభ దశలో ఈ తరహా వీడియోలు ఎక్కువగా నెట్టింట వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఏకంగా సినిమా లపై ఏఐ ప్రభావం స్పష్టంగా పడింది. టెక్నాలజీ వాడుకున్న వాళ్లకు వాడుకున్నంత అన్నట్లు సక్రమంగా వాడితే? ఏఐతో పని సులభం. తక్కువ ఖర్చులో తేలిపోతుంది. అయితే ఇదే ఏఐతో చిత్ర పరిశ్రమలో టీజర్, ట్రైలర్స్ విషయంలో తీవ్రమైన గందరగోళం నెలకొంటోంది.

ఏదీ నిజమైనా ట్రైలరో ? ఏది ఏఐ ట్రైలరో అధారంతో సహా బయట పెడితే తప్ప నిర్ధారించుకోవడం క ష్టంగా మారింది. యూట్యూబ్‌లో ఏవైనా పెద్ద సినిమాల పేర్లు సెర్చ్ చేసినప్పుడు అసలు సినిమా షూటింగే మొద లవ్వక ముందే ఏఐ సృష్టించిన కాన్సెప్ట్ ట్రైలర్స్ దర్శనమిస్తున్నాయి. ఏఐ టూల్స్ వాడి నటీనటుల ముఖాలను, వాయిస్‌ను ఎంత ఖచ్చితంగా మారుస్తున్నారు. అది నిజంగానే అధికారిక ట్రైలర్ అని సామాన్య ప్రేక్షకులకే కాదు సినిమా వాళ్లు కూడా కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఇటీవల సూపర్‌మ్యాన్ రీబూట్ విషయంలో ఏఐ ట్రైలర్ ఏకంగా ఒక విదేశీ టీవీ ఛానల్‌నే తప్పుదోవ పట్టించింది.

తాజాగా రిలీజ్ అయిన జైలర్ 2 ప్రోమో విషయంలోనూ అదే జరిగింది. వారణాసి టీజర్ విషయంలోనూ ఇదే జరిగింది. దీంతో రాజమౌళి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. సినిమా ప్రచార చిత్రాలపై వస్తున్న ఏఐ ఆరోపణలను తిప్పికొట్టడానికి నిర్మాతలు, దర్శకులు తప్పనిసరిగా బిహైండ్ ది సీన్స్ లేదా మేకింగ్ వీడియోలను విడుదల చేయాల్సి వస్తోంది. ఈ గందరగోళాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కూడా కఠినమైన చట్టాలను తీసుకొచ్చింది ఫిబ్రవరి నుండి అమల్లోకి వచ్చిన కొత్త ఐటీ నిబంధనల ప్రకారం ఏదైనా వీడియో లేదా ఇమేజ్ ఏఐ తో సృష్టించబడితే, దానిపై ఖచ్చితంగా మేడ్ విత్ ఏఐ అనే లేబుల్ తప్పనిసరి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు కూడా ఏఐ కంటెంట్‌ను గుర్తించి వాటికి డిజిటల్ వాటర్ మార్క్స్ వేయడం తప్పని సరి చేశారు. ఈ నిబంధనలు తప్పని సరిగా పాటిస్తే? ఏది ఒరిజినల్ అన్నది తెలుస్తుంది. లేదంటే కనిపెట్టడం కష్టం. భవిష్యత్ లో ఏఐ ఇంకా అడ్వాన్స్ అవుతుంది. అప్పుడింకా సమస్య జటిలమవుతుంది. ఎంతో క్రియేటివ్ గా పని చేసినా క్రెడిట్ అంతా ఏఐ ఖాతాలోకి పోతుంది. భారీ వ్యయంతో సినిమాలు చేసే వారంతా మరింత అప్రమత్తంగా లేకపోతే కోట్ల రూపాయలు బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
02.03.2026 సోమవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఆహార పదార్థాలు

**పండ్లు**

పండ్లు పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరచి శరీరానికి శక్తిని స్తాయి.





## 3న యాదగిరిగుట్ట ఆలయం మూసివేత

**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**

ఈ నెల 3వ తేదీ మంగళవారం మధ్యాహ్నం గం.03.20 ని ల కు సంపూర్ణ చంద్రగ్రహణం ప్రారంభమై సాయంత్రం గం.6.47ని.ల వరకు గ్రస్తోదయ చంద్రగ్రహణం కారణంగా ప్రధానాలయాలు, ఉప ఆలయాలు, అనుబంధ దేవాలయాల్లో ఉదయం గం. 7.00ని.ల లోపు సుప్రభాతం, నిజాభిషేకం, అర్చనలు, బాలభోగం ముగించి దేవాలయం మూసివేయబడునని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జే. భవానీ శంకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరుసటి రోజు తేది. 04.03.2026 బుధవారం రోజున ఉదయం గం.03.30ని.ల కు ప్రధాన ఆలయం, ఉప ఆలయములు తెరిచి సంప్రోక్షణ కార్యక్రమములు నిర్వహించ బడునని చెప్పారు. చంద్రగ్రహణం సందర్భంగా తేది. 04.03.2026 రోజున శ్రీ స్వామి వారి ఆలయం, ఉప ఆలయములలో నిత్య కైంకర్యముల సమయ వేళలలో మార్పులు చేశామన్నారు. 03.03.2026 రోజున సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి సన్నిధిలో జరపబడు హోలికోత్సవము రద్దు పరచి ముందు రోజు తేది. 02.03.2026 సోమవారం రోజున సాయంత్రం. నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# నేను మాట నిలబెట్టుకున్నా..

- **కాంగ్రెస్ ను నిలదీయండి**
- **మోసం చేయడంలో కేసీఆర్‌ను మించిపోయిన రేవంత్**
- **గ్రామాలకు పైసలివ్వని కాంగ్రెస్ గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడం సిగ్గు చేటు**
- **ఏకగ్రీవ పంచాయతీని ప్రోత్సాహకం అందజేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



**ముద్ర, కరీంనగర్ :**

బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, కోహెడ మండంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. ఆదివారం ఆయా గ్రామ పంచాయతీలకు విచ్చేసిన బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తా. అభివృద్ధి చేస్తా. అయినా కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. వాటిని నేను పట్టించుకోను. ఎందుకంటే నా లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమే. ప్రజల కోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా… అని అన్నారు. అనంతరం పీచుపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల ప్రోత్సాహక నిధుల సర్క్యులర్ కాపీని అందజేశారు.

**కేసీఆర్ ను మించిండు…**

'హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారు. కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షల దాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే… దాదాపు 2 వేలకుపైగ గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవ మయ్యాయని.., వాటికి చిల్లిగవ్వ ఇయ్యలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు.

**గ్రామ స్వరాజ్యం పేరుతో మోసం:**

''రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదని.., మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఇవ్వాలని తిరిగి తిరిగి ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామ స్వరాజ్యం పేరుతో గ్రామాలనే మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించకపోతే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- **అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు**

**ముద్ర, ఖమ్మం:**

ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. జిల్లా సరిహద్దుల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేలా విజబుల్ పోలీసింగ్ పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. చెక్ పోస్టుల ద్వారా ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ నిర్వహణ, డయల్ 100 కాల్స్, పిటిషన్ ఎంక్వైరీలు, విలేజ్ హిస్టరీ షీట్లు, హిస్టరీ షీట్లు, ఎన్‌బిడబ్ల్యులు, సిసిటిఎన్ఎస్, రిసెప్షన్, యుఐ కేసులు, వివిధ కేసుల్లోని వాహనాలు, పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, 5-ఎస్ అమలు, గ్రామ సందర్శన, అంతర్ రాష్ట్ర సరిహద్దు ఇసుక చెక్‌పోస్టులు, పెట్రోలింగ్ వ్యవస్థ, విజిబుల్ పోలీసింగ్ అమలుపై సమీక్ష నిర్వహించారు.

# రిజర్వేషన్లతోనే బీసీల అభివృద్ధి

- **బీసీ సదస్సులో కోదండరాం**



**ముద్ర, ఖమ్మం:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఖమ్మం నగరంలోని స్థానిక టీటీడీసీ భవన్ లో జరిగిన బీసీ సదస్సుకు తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని ఎక్కువ జనాభా కలిగిన బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అభివృద్ధి చెందటానికి బీసీ రిజర్వేషన్ అనేది దోహదపడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌ను 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం భూదాన్ భూమిని పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది స్వేచ్ఛ హక్కు అని ఆ హక్కును హరించే అధికారం ఎవరికి లేదని, ప్రభుత్వ అధికారులు భూదాన్ బాధితులను సమాచారం లేకుండా అకస్మాత్తుగా కూల్చడం బాధాకరమని అన్నారు. సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేశ్, టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు, తెలంగాణ జన సమితి చిర్ర రవి, పార్టీ సీనియర్ నాయకులు నూనె భాస్కరరావు, ఫీట్ల స్వర్ణ కుమార్, షేక్ మహబూబ్ పాషా, కళాకారులు మరియు గాయకులు షేక్ ఫక్రుద్దీన్, పమ్మి రవి, అడ్వకేట్ నజీమా, లోడంగి సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్, దేవల్ల నాగేశ్వరరావు, బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాషా, సంతోష్, ముల్లంగి పద్మ, లక్ష్మణాచారి, జానీ బేగం, పోలూరి రాము, బీసీ సంఘాల నాయకులు, వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

## భాష, సంస్కృతి విడదీయరానివి

- గవర్నర్ అబ్దుల్ నజీర్

**ముద్ర, విజయవాడ:**

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, రాజమహేంద్రవరం, కేఐఎంఎస్ అమలాపురం సంయుక్తంగా నిర్వహించిన 3వ గ్లోబల్ తెలుగు కాన్క్లేవ్ ముగింపు సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, భాష, సంస్కృతి విడదీయరానివని, మన భాషను మనం కాపాడుకున్నప్పుడు, మన చరిత్ర, మన కళలు, మన జానపద కథలు, మన నైతిక పునాదులను కాపాడుకుంటామని అన్నారు. ప్రపంచ తెలుగు కాన్క్లేవ్ వంటి వేదికలు వివిధ ప్రాంతాలు, దేశాలలోని తెలుగు ప్రజలను ఏకం చేయడంలో, మేధో మార్పిడిని పెంపొందించడం లోనూ, మన భాష, సాంస్కృతిక అభివృద్ధి భవిష్యత్తు మార్గాన్ని మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని గవర్నర్ అన్నారు. తెలుగు కేవలం ప్రచార మాధ్యమం మాత్రమే కాదని, అది మన గుర్తింపు, మన వారసత్వం మరియు మన నాగరికత యొక్క ఆత్మ అని ఆయన అన్నారు. మాతృభాష మన ఆలోచనను రూపొందిస్తుందని, భావోద్వేగ వ్యక్తీకరణను, సృజనాత్మకతను పెంచుతుందని, ప్రధాన సాంస్కృతిక విలువలను పెంపొంది స్తుందని గవర్నర్ అన్నారు. తెలుగు భాష గొప్పతనం ఏమిటంటే, ప్రపంచ వ్యాప్తంగా 100 మిలియన్లకు పైగా ప్రజలు దీనిని మాట్లాడుతుం టారు, ఇది ద్రవిడ కుటుంబంలో అత్యంత విస్తృతంగా మాట్లాడే భాష అని గవర్నర్ చెప్పారు. కార్యక్రమాన్ని నిర్వహించడంలో నిర్వాహకులు చేసిన ప్రశంసనీయమైన కృషికి ఆయన అభినందనలు తెలిపారు. యువ తరం తెలుగును గర్వంగా మాట్లాడటానికి, చదవడానికి, ఆదరించడానికి ప్రోత్సహించాలని అన్నారు. రాజమహేంద్రవరంలోని గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు అమలాపురంలోని కిమ్స్ చైర్మన్ కె.వి.వి. సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కిమ్స్ అమలాపురం ప్రో-ఛాన్సలర్ శ్రీ కె. రవి కిరణ్ వర్మ, కిమ్స్ అమలాపురం ప్రో-ఛాన్సలర్ శ్రీ కె. శశి కిరణ్ వర్మ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ అధ్యక్షుడు & ప్రో-ఛాన్సలర్, తెలుగు పండితులు, ఇతర ప్రముఖులు సమావేశంలో పాల్గొన్నారు.

# అభివృద్ధికి యాక్షన్ ప్లాన్

- **డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
  **కళలు, సంస్కృతికి**
- **రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట**
- **ఎల్బీ స్టేడియంలో ఘనంగా రామదాసు జయంతి ఉత్సవాలు**



**ముద్ర, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణ కళలు, సంస్కృతికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కళలే చైతన్యానికి ఆయువుపట్టని అన్న ఆయన రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోని ప్రతి సమస్యకు కళారూపాల ద్వారానే పరిష్కారాన్ని, చైతన్యాన్ని తీసుకువచ్చిన చరిత్ర మనదని గుర్తుచేశారు. కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రజలను జాగృతం చేసేందుకు కళలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప వంటి ప్రపంచ వారసత్వ కట్టడాలు, రాష్ట్రంలోని పురాతన ఆలయాలను కలుపుతూ.. పర్యాటకం, సంస్కృతి మేళవించిన ఒక ప్రత్యేక 'యాక్షన్ ప్లాన్' సిద్ధం చేయాలని సంగీత నాటక అకాడమీని ఆయన ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్ లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రామదాసు జయంతి ఉత్సవాల్లో భట్టి ప్రసంగించారు. తెలంగాణ నేల గర్వించదగ్గ గొప్ప వాగ్గేయకారుడు, భద్రాచల రామదాసు అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని కళాకారులకు, సాంస్కృతిక వైభవానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. గత రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను రాష్ట్ర అభివృద్ధి గురించి సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలతో ప్రజలకు వివరించారు, ఆ కళారూపాల్లో ప్రజలు పాల్గొనడమే కాదు ప్రజలు స్పందించిన తీరు తనకు వ్యక్తిగతంగా తెలిసిన వ్యక్తిగా భవిష్యత్తులో సంగీత నాటక అకాడమీ విరివిగా కార్యక్రమాలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ ముందుంటుందన్నారు. అవసరమైన

# పిచ్చుకల పాలెం వద్ద జుడీషియల్ అకాడమీ

- శంఖుస్థాపన చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్

**ముద్ర, అమరావతి :**

అమరావతి సమీపంలోని పిచ్చుకల పాలెం వద్ద జుడీషియల్ అకాడమీ నిర్మాణానికి ఆదివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ శంఖుస్థాపన చేశారు. ఈ జుడీషియల్ అకాడమీని రూ.165 కోట్ల వ్యయంతో నిర్మిస్తుండగా దీనిలో బ్లాక్ బిలో జి ప్లస్ 3 అంతస్తులతో అకాడమిక్ బ్లాక్ నిర్మిస్తున్నారు. అదే విధంగా జి ప్లస్ 8 అంతస్తులతో హాస్టల్ బ్లాక్,జి ప్లస్ 3 అంతస్తుల్లో ఇండోర్ స్పోర్ట్స్, గెస్ట్ ఫెసిలిటీస్ కల్పిస్తున్నారు.120 మంది బ్యాచ్ ఆఫ్ ట్రైనీ జడ్జిలకు సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. మొత్తం భవన విస్తీర్ణం 2.05 లక్షల చదరపు అడుగులు.ఎపి హైకోర్టు నుండి ఈజుడీషియల్ అకాడమి 5.7 కి.మీల దూరంలో 50 మీటర్ల వెడల్పు కలిగిన మంచి రహదారి సౌకర్యం కలిగి ఉంది. బ్లాక్ ఎ జి ప్లస్ 3 అంతస్తులతో కూడిన అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్ బ్లాక్ 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియంతో కూడిన స్టేజ్ మరియు ఫ్రీ ఫంక్షన్ ఏరియ,120 సీట్లతో కూడిన సెమినార్ హాల్,70 సీట్లతో కూడిన 2 క్లాస్ రూమ్ లు,70 సీట్లతో మూట్ కోర్టు హాల్,60 సీట్లతో ఫోరెన్సిక్ ల్యాబ్ కలిగి ఉంటుంది. అంతేగాక 50 సీట్లతో కంప్యూటర్ ల్యాబ్, 48 సీట్లతో లైబ్రరీ, రీడింగ్ రూమ్, డైరెక్టర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, జడ్జిల లాంజ్,ఫ్యాకల్టి రూమ్, కొలాబరేషన్ స్పేస్, హెల్తు యూనిట్, క్రెచే సౌకర్యం, 3 మీటర్ల వెడల్పు కలిగిన కారిడార్స్, సెంట్రల్ లిఫ్టు వంటి ఆధునిక సౌకర్యాలు కలిగి ఉంటుంది. బ్లాక్-బి జిప్లస్ 3 అంతస్తులతో కూడిన ఈ భవనంలో రెసిడెన్షియల్, ఎమినీటీస్ సౌకర్యాలు ఉంటాయి. దీనిలో ముఖ్యంగా 108 సీట్లతో డైనింగ్ హాల్, 10 సీట్ల విఐపి డైనింగ్ హాల్, పూర్తి స్థాయి సౌకర్యాలతో కూడిన కిచెన్, సర్వీస్ ఏరియా జిమ్,2 బ్యాడ్మింటన్ కోర్టు హాళ్ళు ,స్క్వాష్ కోర్టు, టేబుల్ టెన్నిస్ హాల్,యోగా, మెడిటేషన్ కు ప్రత్యేకంగా మల్టీ పర్పస్ హాల్ కలిగి ఉంటుంది. బ్లాక్ బి 2 జి ప్లస్ 8 అంతస్తులతో కూడిన భవనంలో జ్యుడీషియల్ అధికారులు, ట్రైనీలకు రెసిడెన్షియల్ ఎకామిడేషన్, 98 సీట్లతో టిఫికల్ హాస్టల్ యూనిట్, 5 సూట్ రూమ్ లు, ప్రతి అంతస్తులో లాంజ్ స్పేస్, ప్యాంట్రీ, యుటిలిటీ సౌకర్యాలు కల్పించబడి ఉంటాయి. బ్లాక్ బి 3 జి ప్లస్ 1 అంతస్తులతో కూడిన భవనంలో స్విమ్మింగ్ పూల్, పార్కింగ్, సపోర్టింగ్ స్టాఫ్ వసతి సౌకర్యాలు ఉంటాయి. పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించి బేస్మెంట్ పార్కింగ్, రెండు



జోన్లలో ద్విచక్ర వాహనాల పార్కింగ్, సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ ఉంటాయి. డ్రైవర్స్ డార్మిటరి, రెండు సర్వీస్ క్వార్టర్స్ ఉంటాయి. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నర్సింహ, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి, జస్టిస్ జోయ మాల్య బాగ్చి, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జిఏడి ముఖ్య కార్యదర్శి శ్యామల రావు, ఎంఏయుడి ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ఇతర అధికారులు, పలువురు జుడీషియల్ అధికారులు పాల్గొన్నారు.

నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్నాడు 'దాశరథి'.. నైజాం పాలనలో 'బండెనక బండి కట్టి'.. పాటలతో ఉద్యమాన్ని రగిలించిన నేల ఇదీ.. తెలంగాణ రక్తంలోనే కవిత్వం ఉంది.. కవులు, కళాకారులకు ఈ నేల పుట్టినిల్లు.. అందుకే మీలోని రచయితను మేల్కొలపండి.. కవితలు, వ్యాసాలు, సంపాదకీయాలు ఏవైనా సరే.. మేం ప్రచురిస్తాం.. మన 'ముద్ర'లో ఎడిటోరియల్ గా మీ భావాలను వ్యక్తీకరించండి..

మీ రచనలు పంపాల్సిన వాట్సాప్ నం.: +91 98496 23744
అలాగే ఈ-మెయిల్ కూడా చేయొచ్చు: mudradaily@gmail.com


## దీనజనోద్ధారకుడు అరిగె రామస్వామి

సమాజంలో అట్టడుగున పడి ఉన్న పీడిత,తాడిత నిమ్న జాతుల ప్రజల సముద్ధరణకై కంకణం కట్టుకొని వారిలో చైతన్యం కలిగించడానికి అహోరాత్రులు కృషి చేసిన దీనజనోద్ధారకుడు, గొప్ప సంఘసంస్కర్త, దేశభక్తుడు అరిగి రామస్వామి. ఆనాడు నిజాం నిరంకుశ పరిపాలనలో ప్రజలకు ఏ విషయంలోనూ స్వేచ్ఛ లేదు. ఇక ఆ రోజులలో వెనుకబడిన తరగతుల ప్రజల పరిస్థితి మరింత దుర్భరంగా ఉండేది హిందూ సమాజంలో అంటరాని వారుగా అణిగి ఉన్న వీరి మీద పలుకుబడి గల వర్గాల వారు, ప్రభుత్వ ఉద్యోగులు దౌర్జన్యాలు, దౌష్ట్యాలు చేయడమే కాక అనేక గ్రామాలలో వారితో వెట్టిచాకిరి చేయించుకోవడం కూడా జరుగుతుండేది. అజ్ఞానంలో,కరుడుగట్టిన మూఢచారాల చట్టంలో చిక్కుకొని నలిగిపోతున్న పీడిత ప్రజానీకానికి ఆశాజ్యోతి చూపించిన ప్రముఖ హరిజన నాయకులు హైదరాబాదు సంస్థానంలో ఆనాడు ముగ్గురు ఉన్నారు వారిలో ఒకరు అరిగె రామస్వామి, రెండో వారు భాగ్యరెడ్డి వర్మ, మూడో వ్యక్తి బీ.ఎస్.వెంకట్రావు.

అరిగె రామస్వామి 1895 లో సికింద్రాబాద్ లోని ఒక నిరుపేద హరిజన కుటుంబంలో జన్మించారు. చిన్న చదువుతోనే రైల్వే ఆడిట్ ఆఫీసులో నాలుగవ శ్రేణి ఉద్యోగం (ఆఫీస్ బాయ్) గా ప్రారంభించి పలురకాల ఉద్యోగములు చేశారు. ఇతను బ్రిటిష్ వలస వాద పూర్వ రంగాల్లో ప్రాచుర్యం పొందిన వైష్ణవ మతం, అచల సిద్ధాంతాన్ని బ్రహ్మసమాజం గూర్చి ప్రచారం చేశారు. 1912 లో సునీతబాల సమాజాన్ని స్థాపించి దళితుల విద్యకొరకు కృషి చేశాడు. ఈ సంస్థ సామాజిక ఉత్సవాల్లో మధ్యపాన నిషేధం, దేవదాసి వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది. నిరక్షరాస్యత నిర్మూలనకు, హరి ఉన్న ఉపతెగలు మాల, మాదిగ, మాల దాసరి మొదలైన వాటిని తొలగించి వారిలో సమైక్యతను పెంపొందించడం, మూఢాచారాలను, మూఢవిశ్వాసాలను, ఎక్కువ, తక్కువ అనే భావాలను పోగొట్టడానికి ఈ సంస్థ విశేషంగా కృషి చేసింది.1925 సంవత్సరంలో కవాడిగూడలో దళిత (మాదిగ) కన్యను దేవదాసీగా మారుస్తున్న విషయం తెలుసుకుని, అక్కడకు వెళ్ళి వారితో ఘర్షణపడి ఆమెను తన రక్షణలోనే కొద్దికాలం ఉంచుకుని తర్వాత కొంత కాలానికి ఆమెకు ఒక(మాల) యువకునితో వివాహం చేయించాడు.1931 లో అరుందతీయ మహాసభను స్థాపించాడు.ఈ అరుందతీయ సమావేశం రెడ్డి హాస్టల్ లో జరిగింది.సురవరం ప్రతాపరెడ్డి ప్రచురించిన గోల్కొండ కవుల సంచికలో చోటు సంపాదించుకున్న ఏకైక దళిత కవి అరిగె. 1912లో భూమానంద శ్రీ మందపల్లి హనుమంత రాజ యోగేశ్వరుల ప్రభావానికి లోనై వారి శిష్యుడయ్యాడు. ఆనాటి నుంచి సంపూర్ణంగా శాఖాహారి అయి గురువు అడుగుజాడల్లో సమాజ కళ్యాణానికి కృషి చేయనారంభించాడు. తెలంగాణలో గ్రంథాలయోద్యమాని కి ఒక ప్రత్యేకత ఉన్నది. రామస్వామి గ్రంథాలయోద్యమంలో పాల్గొని గ్రామాలలో గ్రంథాల యాలు నెలకొల్పడంలోనూ వాటి ఆధ్వర్యంలో నిరక్షరాస్యత నిర్మూలనలోనకు ఎంతగానో కృషి చేశాడు. నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభ స్థాపన కాలం నుంచి దానిలో సభ్యులుగా ఉం డి ఆంధ్ర మహాసభ కార్యక్రమాలలో పాల్గొనేవాడు. నాటి ఆంధ్ర మహాసభ ద్వారా ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయమైనది. హైదరాబాద్ రాష్ట్రంలో ఆంధ్ర మహాసభ నాయకులై న బూర్గుల, మడపాటి, సురవరం కొండ, మందుల డాక్టర్ మర్రి చెన్నారెడ్డి వంటి వారి సహచర్యంలో ఉండి జాతీయ ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించాడు ఆంధ్ర మహాసభలో చీలి కలు వచ్చినప్పుడు ఆయన జాతీయ కాంగ్రెస్ ఆంధ్ర మహాసభలోనే కొనసాగాడు.




సుధాకర్ ఏవీ
- రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు
స్టేట్ టీచర్స్ యూనియన్
తెలంగాణ స్టేట్ (STUTS)
9000674747


రామస్వామి నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభలో కార్యవర్గ సభ్యుడిగా,అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా,1927,1929లలో ఆదిహిందూ మహసభ లకు ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు.భార్య లలితాదేవి కూడా సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1950–1952 లో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శిగా ఉన్నారు.నిజాం కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానం నుంచి నామినేట్ చేసిన సభ్యులలో ఒకరు రామస్వామి. 1952లో వికారాబాద్ నియోజవర్గం నుంచి అరిగె రామస్వా మి తొలి దళిత ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతకు ముందు 1935లో హిందూ సోషల్ సర్వీస్ లీగ్ తరుపున పోటీచేసి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కౌన్సిలర్‌గా ఎన్నికైన తొలి దళిత వ్యక్తిగా రామస్వామి నిలిచారు.డాక్టర్ బూర్గుల రామకృష్ణా రావు మంత్రివర్గంలో ఉపమంత్రిగా ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత ఎమ్మెల్యే ఎన్నికై కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో ఉప మంత్రిగా పనిచేసారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మమండలిలో నియమించి బడ్డారు.

## ప్రజల మనిషి శ్రీపాద రావు

1935 సంవత్సరమలో మార్చి 2 న కాటారం మండల ధన్వాడ గ్రామానికి చెందిన మౌళి పటేల్ రాధా కిష్టయ్య, కమలా బాయి దంపతులకు జన్మించారు. అమ్మమ్మ వారు నివాసముండే నాగపూర్ లో పుట్టిన అయన ప్రాథమిక విద్య ధన్వాడ గ్రామంలో చేసి, ఎస్ ఎస్ సి వరకు మంథనిలోని బావ సువర్ణ చంటయ్య ఇంట్లో ఉండి పూర్తిచేశారు. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్ లో చేసిన తరువాత ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతి ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం కొన్ని రోజులు చేశారు. ఆ తరువాత నాగపూర్ లో న్యాయవాదిగా ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో ఎల్.

దుద్దిళ్ళ శ్రీపాదరావు
(మార్చి 2, 1935 - ఏప్రిల్ 13, 1999)
సీనియర్ కాంగ్రెస్ శాసనసభ్యులు,
శాసనసభ స్పీకర్

MARCH 02
(శ్రీపాద రావు జయంతి)

ఎల్.బి. పూర్తి చేసి ప్రాక్టీసు పెట్టా రు. తండ్రి మరణానంతరం స్వంత ఊరికి వచ్చిన శ్రీ పాద వ్యవసాయమే వృత్తిగా చేసుకొని, గ్రామంలోనే ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్ని కల్లో గ్రామం నుండి సర్పంచ్ గా పోటీ చే యాలని ప్రజలు ఒత్తిడి చేశారు. నాయకత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న శ్రీపాద రాజకీయాల్లోకి అడుగిడాలని స్నేహితులు, హి తులు ప్రోత్సాహించారు. ఆ దిశగా అడు గులు వేస్తూ పోటి చేసి మొదటిసారి సర్పం చ్ గా ఎన్నుకో బడ్డారు. వరుసగా మరో మారు ఆయనకే ప్రజలు మద్దతు పలకడంతో రెండవ సారి ఎన్నికయ్యారు. మహాదేవపూర్ సమితి అధ్యక్షునిగా ఎన్నికైన తరువాత ఎల్ ఎంబి ఛైర్మన్ పదవికి మంథని నుండి గెలిచారు. ఆయన రాజకీయ ఎదుగుదలకు ఎల్ ఎం బి బ్యాంకు ఛైర్మన్ ఎన్నిక




ఎంతో సహకరించింది. దీంతో పూర్తిగా నియోజకవర్గానికే ఆయన సుపరిచితమైనారు. పదవివస్తే ముఖం చాటు చేసుకునే నాయకులకు భిన్నంగా అయన ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట, నష్టాలలో పాలు పంచుకొని నాయకునిగా ఎదిగారు. 1994 ఎన్నికల ముందు నక్సల్స్, పోలీసుల మధ్య జరిగిన ప్రత్యక్ష పోరు తీవ్రంగా ప్రభావం చూపింది. తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల్లో ఎన్నికలు ముగిశాయి. ఈ ఎన్నికల్లో శ్రీపాద రావు పరాజయం పాలయ్యారు. అయిన ఓటమి పాలయిన ప్రజలకు మాత్రం దూరం కాలేదు. వారి మధ్య లోనే ఉంటూ వారికి తన శక్తి మేరకు సేవ చేస్తూనే ఉంటూ వచ్చారు.

తన ఓటమికి విమర్శ కూడా చేయకుండా హుందాగా వ్యవహరించి, తన ప్రజాభిమాన్ని మరింత చూరగొన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి బాగాగులను ఎల్లవేళలా యోచించే ఆయనను మృత్యువు నక్సల్స్ రూపంలో కబళించింది.1999 ఏప్రిల్ 13న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమంతటా విషాద ఛాయలు అలుముకున్నాయి. మంథని ప్రాంతమంత శోక సాగరంలో మునిగి పోయింది. మహాదేవపూర్ మండలం అన్నారం కు తన అనుచర వర్గంతో వెళ్లి వస్తున్న క్రమంలో మార్గమధ్యలోని అడవుల్లో శ్రీపాదరావు వాహనాన్ని నక్సల్స్ ఆపివేసి, ఆయనతో మాట్లాడాలని చెప్పి లోపలి తీసుకెళ్ళి తుపాకి తూటాలతో విగత జీవున్ని చేశారనే వార్త తెలవగానే ప్రజలలో నక్సల్స్ పై ఆక్రోశం ఒక్కసారిగా ఉప్పెనల బయటికి వచ్చింది. ప్రజా నాడి అయిన శ్రీపాదరావును హత మార్చిన విషయం తెల్సుకున్న ప్రజలు నక్సల్స్ ను ఎవరిపైన మీ యుద్ధం ప్రజల పైననా? ప్రజా హృదయం పైననా?" అంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఎన్నడు అపకారాన్ని తలపెట్టని నాయకున్ని నిష్కారణంగా హత మార్చిన నక్సల్స్ పై విమర్శలు వెల్లు వెత్తాయి. రాజకీయంగా అనిశ్చిత పరిస్థితి నెలకొంది. ప్రజల కోసం తుపాకులు పతి పోరు బాట పట్టినట్లు చెప్పుకొనే నక్సల్స్ ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం ప్రతి ఒక్కరు ప్రత్యక్షంగా విమర్శించారు. అప్పటి రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు సైతం హుటా హుటిన మార్చురీలో ఉన్న మృత దేహాన్ని చూసేందుకు తరలి వచ్చారు. నక్సల్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, వేల మందికి పైగా కన్నీటి పర్యంతమై శ్రీపాద రావు అంత్య క్రియల్లో పాల్గొన్నారు. అనంతరం పీపుల్స్ వార్ అగ్రనాయకత్వం, కేంద్ర కమిటీ సభ్యుడు సంతోష్, శ్రీపాదరావును హతమార్చడం నక్సల్స్ యొక్క చారిత్రాత్మక తప్పిదం అని పేర్కొన్నాడు . ఒక ప్రజా నాయకున్ని అన్యాయంగా చంపామంటూ తప్పు ను ఒప్పుకున్నారు.

**1984** ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్లెగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించ గలుగుతారా? అనే అంశం పైస్వ, విపక్షాలలో చర్చ జరిగింది. తెలుగు దేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసనసభ నియోజకవర్గం నుండి పోటిగా సంజయ్ విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీ పడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. కరీంనగర్ జిల్లా నుండి కాం గ్రెస్ పార్టీ తరపున మంథని ప్రాంత ఎమ్మె ల్యేగా ఎన్నికైన ఆయనకు పి.సి.సి. సభ్యు నిగా స్థానం కల్పించారు. ఆ తరువాత జరి గిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగా ఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్‌గా అన్ని పార్టీల మద్దతుతో పదవి అలంకరించారు ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతో మంది ప్రముఖుల, రాజకీయ విశ్లేషకుల ప్రశంశలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా, మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు. ఒక సామాన్య కు టుంబం నుండి ఎదిగిన రాజకీయ నాయ కుడు కావడంతో ప్రజల కష్ట, సుఖాలు తెలి సిన మహా మేధావి కనుక ప్రభుత్వ విధి – విధానాలపై అసెంబ్లీలో చురుకైన పాత్ర పోషించి, ఆ పదివికే వన్నె తెచ్చారని ఎంతో రాజకీయ విశ్లేషకులు కితాబిచ్చారు.




రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494




## అప్రమత్తంగా ఉండాలి: సీఎం

ముద్ర, తెలంగాణ బ్యూరో : ఇరాన్ తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని అన్నారు. ఇరాన్, ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్ తోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని సీఎం ఆకాంక్షించారు.


## మధ్యప్రాచ్యంపై యుద్ధ మేఘాలు

2026, ఫిబ్రవరి 28న మధ్యప్రాచ్య ఆకాశంలో మొదలైన అగ్నికీలలు కేవలం ఒక దేశ సరిహద్దులను మాత్రమే కాక, ప్రపంచ రాజకీయ సమతుల్యతను కుదిపేశాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు ఇజ్రాయెల్ సంయుక్తంగా ప్రారంభించిన విస్తృత వైమానిక దాడుల్లో అయతుల్లా అలీ ఖమేనీ మరణించినట్టు అధికారిక ప్రకటన వెలువడటంతో, నలభై ఏళ్లకు పైగా ఒకే ధ్రువంగా నిలిచిన ఇరాన్ రాజకీయ వ్యవస్థ ఒక్కసారిగా అనిశ్చితి గర్భంలోకి జారి పోయింది. ఈ సంఘటనను ఒకే కోణంలో చూడలేము; దీని వెనుక సుదీర్ఘ పూర్వాపరాలు, అణు వివాదాలు, ప్రాదేశిక శక్తి పోటీలు, మతాధారిత రాజకీయ సిద్ధాంతాలు, అంతర్జాతీయ వ్యూహాత్మక లెక్కలు అన్నీ పరస్పరం మిళితమై ఉన్నాయి.

1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత ఏర్పడిన ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌లో "సుప్రీం లీడర్" పదవి అత్యున్నత అధికారం. ఆ పదవిలో 1989 నుంచి కొనసాగిన ఖమేనీ మూడు దశాబ్దాలకు పైగా దేశ సైనిక, న్యాయ, విదేశాంగ వ్యవస్థలపై నిర్ణయాత్మక ప్రభావం చూపించాడు. పార్లమెంటు, అధ్యక్ష పదవి ఉన్నప్పటికీ, విప్లవ సంరక్షణ దళాలపై, న్యాయ వ్యవస్థపై, రాష్ట్ర ప్రసార మాధ్యమాలపై తుది మాట సుప్రీం లీడర్‌కే ఉంటుంది. 85 సంవత్సరాల వయస్సు దాటినప్పటికీ, ఆరోగ్య సమస్యలపై అప్పుడప్పుడు ఊహాగానాలు వచ్చినా, ఆయన అధికారంలో చలనం కనిపించలేదు. అణు కార్యక్రమంపై పాశ్చాత్య దేశాలతో జరిగిన ఒప్పందాలు, వాటి రద్దులు, ఆంక్షలు, తిరుగుబాట్లు.. ఈ సమస్తంలో ఖమేనీ వైఖరి ఎప్పుడూ కఠినంగానే నిలిచింది.

ఇరాన్ అణు కార్యక్రమం రెండు దశాబ్దాలుగా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. యురేనియం శుద్ధి శాతం 60కు చేరుకుందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నివేదికలు సూచించిన సందర్భాలు ఉన్నాయి. 2015లో కుదిరిన అణు ఒప్పందం తర్వాత కొంత ఉపశమనం వచ్చినా, తరువాతి రాజకీయ మార్పులతో అది దెబ్బతింది. అమెరికా ఆంక్షలు మరింత కఠినతరమయ్యాయి. చమురు ఎగుమతులు తగ్గాయి. దేశీయ ద్రవ్యోల్బణం అధికారిక గణాంకాల ప్రకారం 40 శాతాన్ని దాటిన సంవత్సరాలు నమోదయ్యాయి. యువత నిరుద్యోగం 25 శాతం పైగా ఉందని స్వతంత్ర అంచనాలు చెబుతున్నాయి. ఈ ఆర్థిక ఒత్తిళ్ల మధ్య కూడా ఇరాన్ తన ప్రాంతీయ ప్రభావాన్ని విస్తరించేందుకు సిరియా, ఇరాక్, లెబనాన్, యెమెన్ ప్రాంతాల్లో అనుబంధ బలగాలకు మద్దతు ఇచ్చిందని పాశ్చాత్య విశ్లేషణలు పేర్కొన్నాయి. ఈ పరిణామాలన్నీ అమెరికా–ఇజ్రాయెల్ భద్రతా ఆందోళనలకు కారణమయ్యాయి. ఇజ్రాయెల్ చాలా కాలంగా ఇరాన్ అణు సామర్థ్యాన్ని తన జాతీయ భద్రతకు ప్రత్యక్ష ముప్పుగా పేర్కొంటూ వచ్చింది. అణు ఆయుధ సామర్థ్యం సాధిస్తే ప్రాంతీయ శక్తి సమీకరణ పూర్తిగా మారిపోతుందని అది వాదించింది. అమెరికాతో కలిసి వ్యూహాత్మక సహకారం పెంచుతూ, రహస్య సమాచార సేకరణ, సైబర్ దాడులు, లక్షిత హత్యలు వంటి పద్ధతులు గతంలోనూ ఉపయోగించ బడ్డాయని అంతర్జాతీయ పరిశోధనలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో 2026 ఫిబ్రవరి చివరి వారంలో సంయుక్త ఆపరేషన్‌కు తుది రూపం ఇచ్చినట్లు వార్తలు వెల్లడించాయి.


రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్
9440595494

ఫిబ్రవరి 28 తెల్లవారు జామున ప్రారంభమైన దాడులు బహుళ దశల్లో సాగినట్లు సైనిక వర్గాలు వివరించాయి. సుమారు 200కు పైగా యుద్ధ విమానాలు, దూర ప్రయాణ క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ వ్యవస్థలు వినియోగించబడినట్టు అంచనాలు ఉన్నాయి. టెహ్రాన్ సమీపంలోని సైనిక స్థావరాలు, అణు సంబంధిత పరిశోధన కేంద్రాలు, విప్లవ సంరక్షణ దళాల నియంత్రణ భవనాలు లక్ష్యాలుగా ఎంపికయ్యాయి. అత్యంత భద్రత కలిగిన ప్రాంతంగా భావించిన సుప్రీం లీడర్ నివాస సముదాయం పై కూడా ఖచ్చితమైన దాడి జరిగినట్లు తరువాతి నివేదికలు తెలిపాయి. గంటల వ్యవధిలోనే ఇరాన్ రాష్ట్ర మాధ్యమాలు ఖమేనీ మరణాన్ని ధృవీకరించాయి. అధికారిక ప్రకటనలో ఆయనను "విప్లవ వీరమరణం పొందిన నాయకుడు"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా 40 రోజులు సంతాపం ప్రకటించారు.

ఈ వార్త బయటకు రావడంతో అంతర్జాతీయ వేదికలపై తక్షణ ప్రతిస్పందనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్షుడు ఈ ఆపరేషన్‌ను "ప్రాంతీయ భద్రత కోసం అవసరమైన చర్య"గా పేర్కొన్నాడు. ఇజ్రాయెల్ నాయకత్వం "అస్తిత్వ ముప్పును నివారించిన చారిత్రాత్మక చర్య"గా వివరించింది. మరోవైపు రష్యా, చైనా వంటి దేశాలు సార్వభౌమాధికారంపై ఉల్లంఘనగా విమర్శించాయి. ఐక్యరాజ్య సమితి అత్యవసర భద్రతా మండలి సమావేశం నిర్వహించింది. యూరోపియన్ దేశాలు ఉద్రిక్తతలను తగ్గించాలంటూ పిలుపునిచ్చాయి.

ఇరాన్ అంతర్గత పరిస్థితి సంక్లిష్టంగా మారింది. రాజ్యాంగ ప్రకారం సుప్రీం లీడర్ మరణించినపుడు నిపుణుల సభ కొత్త నాయకుడిని ఎన్నుకోవాలి. అయితే ప్రస్తుత రాజకీయ వాతావరణంలో విప్లవ సంరక్షణ దళాల ప్రభావం ఎంతవరకు ఉంటుందన్నది కీలకం. ఖమేనీ వారసుడిగా ఎవరు వస్తారన్న ప్రశ్న దేశీయ రాజకీయ సమీకరణలను ప్రభావితం చేస్తోంది. సంస్కరణ వాదులు, కఠిన వాదులు, సైనిక వర్గాలు మూడు ధ్రువాలు కొత్త సమీకరణలకు దారితీయవచ్చు. తక్షణ కాలంలో అధికార పోరు తీవ్రతరమయ్యే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

సైనిక పరంగా కూడా పరిణామాలు ఆందోళనకరంగా ఉన్నాయి. ఇరాన్ ప్రత్యుత్తరంగా కొన్ని బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించినట్టు సమాచారం. ఇజ్రాయెల్ నగరాల్లో గగనతల హెచ్చరికలు మోగినట్లు వార్తలు వెలువడ్డాయి. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు అత్యున్నత అప్రమత్తత లోకి వెళ్లాయి. చమురు సరఫరా మార్గాలైన హోర్ముజ్ సముద్ర సంధి వద్ద రవాణా కుదుపు ఎదుర్కొంది. అంతర్జాతీయ మార్కెట్లలో ముడి చమురు ధరలు ఒక్కరోజులోనే 8 నుంచి 10 శాతం వరకు ఎగిసినట్లు ఆర్థిక వర్గాలు తెలిపాయి. బంగారం ధరలు కూడా గణనీయంగా పెరిగాయి. ఈ పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపే సూచనలు కనిపిస్తున్నాయి.

సామాజికంగా ఇరాన్‌లో మిశ్రమ స్పందనలు దర్శనమిచ్చాయి. అధికార అనుచరులు భారీ సంతాప సభలు నిర్వహించారు. మరోవైపు కొంత మంది యువత వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమైందన్న వార్తలు వెలువడ్డాయి. గత కొన్ని సంవత్సరాల్లో మహిళా హక్కులు, జీవనోపాధి సమస్యలపై జరిగిన నిరసనలు ఇంకా ప్రజల మనసుల్లో మిగిలే ఉన్నాయి. ఈ నేపథ్యంలో నాయకత్వ మార్పు దేశీయ సంస్కరణలకు దారితీస్తుందా లేదా కఠిన నియంత్రణ మరింత పెరుగుతుందా అన్నది చూడాలి.

ప్రాంతీయ శక్తి సమీకరణ పరంగా ఈ సంఘటన ఒక మలుపు. లెబనాన్ లోని హిజ్బుల్లా, యెమెన్‌లోని హూతీ బలగాలు, ఇరాక్‌లోని శియా మిలీషియా గుంపులు.. ఇవి ఇరాన్‌తో అనుబంధం కలిగినవిగా పాశ్చాత్య దేశాలు పేర్కొంటాయి. వీటి భవిష్యత్తు వ్యూహం ఏ దిశగా సాగుతుందన్నది మధ్యప్రాచ్య భద్రతకు కీలకం. ఒకవేళ విస్తృత ప్రాంతీయ యుద్ధం చెలరేగితే దాని ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా కనిపించే అవకాశం ఉంది.

ఈ సంఘటనను చారిత్రక దృష్టితో పరిశీలిస్తే, ఒక వ్యక్తి మరణం మాత్రమే కాదు; ఒక వ్యవస్థ, ఒక సిద్ధాంత పంథా, ఒక ప్రాంతీయ వ్యూహం కొత్త దశలోకి ప్రవేశించడమని చెప్పాలి. ఖమేనీ నాయకత్వంలో ఇరాన్ అమెరికా–ఇజ్రాయెల్ వ్యతిరేక ధోరణిని తన రాజకీయ మూల సూత్రంగా నిర్మించింది.

మొత్తంగా చూస్తే, ఫిబ్రవరి 28 దాడులు మరియు ఖమేనీ మరణం మధ్య ప్రాచ్య చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలుస్తాయి. సైనిక దాడి ద్వారా ఒక దేశ అత్యున్నత నాయకుడి మరణం చోటుచేసుకోవడం అరుదైన విషయం. దీని ప్రభావాలు తక్షణంగా మాత్రమే కాక, దీర్ఘకాలంలోనూ అనేక రాజకీయ, ఆర్థిక, సామాజిక మార్పులకు దారి తీయవచ్చు. ప్రపంచ శక్తులు ఇప్పటికైనా సంయమనంతో వ్యవహరించి, విస్తృత యుద్ధాన్ని నివారించేందుకు దౌత్య మార్గాలను అన్వేషిస్తాయా అన్నది సమీప భవిష్యత్తు నిర్ణయిస్తుంది.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
సోమవారం 02.03.2026
www.mudranews.in | @mudranews



ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహార పదార్థాలు

బాదం, వాల్‌నట్స్
మంచి కొవ్వులు, ప్రొటీన్లు ఉండి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి

# పేదలకు వరం ఇందిరమ్మ ఇళ్లు

**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**ముద్ర, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి :**

పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఒక వరం లాంటిదని, ఆత్మ గౌరవానికి ఇల్లు ప్రతీక అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా పేదల సొంతింటి కల నెరవేరుతోందన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండల పరిధిలోని ఎనిమిది తండా లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఆయన ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు భద్రమైన నివాసం కల్పించడం ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఇది సామాజిక సమానత్వానికి నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమిబాయి లింగమ్ నాయక్, ఉపసర్పంచ్ ఎన్ నరేష్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, కార్పొరేటర్లు ఎం. ప్రవీణ్ కుమార్, శేఖర్, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, విజయ్ కుమార్, మండల తహసీల్దార్ కిష్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, ఇందిరమ్మ ఇళ్ల గిరిజన లబ్ధిదారులతో..

**సేవాలాల్ దేవాలయ అభి వృద్ధికి కృషి**

సేవాలాల్ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే యెన్నం హామీ ఇచ్చారు. ఎనిమిది తండాలో మారెమ్మయాడి జాతర మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సేవాలాల్ మహారాజ్, మారెమ్మయాడి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధి కోసం అవసరమైన నిధులు సమకూర్చి, క్షేత్రాన్ని మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.హన్వాడ మండలంలోనే కాకుండా ఉమ్మడి జిల్లా లోనే గొప్ప సేవాలాల్ ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తండా లో అంతర్గత రహదారుల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. పరిసర తండాలలో నివసిస్తున్న విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

# కూకట్‌పల్లిలో బీఆర్ఎస్‌కు షాక్

**కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నేత శివానంద్**



**ముద్ర, కూకట్‌పల్లి:**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎన్. శివానంద్ తన అనుచరులు, కార్యకర్తలతో కలిసి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో వీరందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలు, సరైన నాయకత్వం లేకపోవడం, పార్టీపై ప్రజల్లో నమ్మకం తగ్గడమే ఈ నిర్ణయానికి కారణమని శివానంద్ వర్గీయులు తెలిపారు. కార్యకర్తల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు శ్రమిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, నాగిరెడ్డి, దండుగల యాదగిరి, షేరీ సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, పుష్ప రెడ్డి, విజయలక్ష్మి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ముద్ర కూకట్‌పల్లి:**

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రీ నగర్ డివిజన్‌లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు శిబిరాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ కార్పొరేషన్ కో–ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సభ్యత్వ నమోదును లాంఛనంగా ప్రారంభించి మాట్లాడారు. పార్టీ బలోపేతానికి జనసైనికులు, వీర మహిళలు బాధ్యతగా డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించాలి. కొత్త సభ్యులను ఆహ్వానిస్తూ, జనసేన ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి పార్టీని మరింత శక్తివంతం చేయాలి అని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, గాయత్రీ నగర్ డివిజన్ జనసైనికులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పలువురిపై కేసులు

**ముద్ర, మల్కాజిగిరి:**

మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వీకెండ్ సందర్భంగా ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, మొత్తం 299 మంది మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని పట్టుకున్నారు. వాటిలో ద్విచక్ర వాహనాలు 256, త్రిచక్ర వాహనాలు 12, నాలుగుచక్ర వాహనాలు 30, భారీ వాహనం ఒకటి, పట్టుబడిన 299 మందిని న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం తీవ్రమైన నేరమని మల్కాజిగిరి పోలీసులు హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, అలాంటి వ్యక్తులపై ప్రాణహాని కలిగించే నేరం కింద కేసు నమోదు చేయబడుతుందని తెలిపారు. ఈ సెక్షన్ కింద గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంది. మొత్తం 265 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు న్యాయస్థానాల్లో పరిష్కరించబడ్డాయి. వాటిలో ఆరుగురికి జరిమానాతో పాటు జైలు శిక్ష, ఐదుగురికి జరిమానాతో పాటు సామాజిక సేవ, 254 మందికి కేవలం జరిమానా విధించబడింది. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని మల్కాజిగిరి కమిషనరేట్ డీసీపీ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**

**ముద్ర, మల్కాజిగిరి:**



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయినపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు కలిసి తమ ప్రాంతాల సమస్యలను వినతిపత్రాలు అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్లోని ఏడు కాలనీల డ్రైనేజీ ట్రంక్ ప్రధాన సమస్య, మౌలాలి వినాయక నగర్ డివిజన్లో మధ్యగల వెంకటేశ్వర నగర్ కాలనీలో డ్రైనేజీ పైపులైను, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లోని సత్య రాఘవేంద్ర కాలనీ లంబాడి బస్తీలో విద్యుత్ దీపాలు వేయించాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని తొలగించాలని, వెంకటాపురం డివిజన్ కామాజిగూడ లో విద్యుత్ దీపాలు వేయించాలని, సింగిల్ ఫేస్ నుండి త్రీఫేస్ కరెంటు సరఫరా చేయించాలని కోరారు. కానాజిగూడ నుండి టెలికం కాలనీ కమాన్ మార్గంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా ఖానాజిగూడ స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో ఏకవాక్య సంకీర్తనలు

**ముద్ర, కాప్రా:**



చక్రిపురం శ్రీదేవి భూదేవి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 6 గంటలకు మొదలైన 'శ్రీరామ జయ రామ జయ జయ రామ..' ఏకవాక్య సంకీర్తనలు మధ్యాహ్నం ఒంటిగంట ముప్పై నిమిషాల వరకు కొనసాగాయి. భక్తి పాటలు భక్తులను ఎంతో అలరించాయి. ముఖ్యంగా హిందు వాహిని నేత అరవింద్ హనుమాన్ చాలీసా, ఓం నమో నారాయణాయ, శ్రీరామ జయ రామ, ఏడుకొండలవాడా వెంకటరమణ, భక్తి పాటలతో ఆలయ ప్రాంగణమంతా దద్దరిల్లింది. ఏకవాక్య సంకీర్తనలు శ్రీ వెంకటేశ్వర స్వామి ముందు పాటలు పాడారు. అరవింద్ మాట్లాడుతూ పిల్లలకు హిందూ ధర్మం గురించి నేర్పాలని అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఫౌండర్ మూలుగు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భక్తితో మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతిరోజు ఆలయానికి వచ్చి గంట గడిపితే మనసు ఎంతో ప్రశాంతత ఉంటుందన్నారు. దాదాపు 200 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

**ముద్ర, కుత్బుల్లాపూర్ :**



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సూరారం మెయిన్ రోడ్డు ఎమ్మార్పీఎస్ జెండా ఆవరణలో మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రాస మల్ల యాదగిరి మాదిగ ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగ అమరవీరులు ప్రాణత్యాగం వృధా కాలేదని, వారి ఆశయ సాధనలో 30 ఏళ్ల సుదీర్ఘ అలుపెరగని పోరాటం వల్ల మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించి పెట్టడం జరిగిందన్నారు. అలాగే ప్రజా సమస్యలు ఎలాంటి ఉన్న ముందుండే మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంఘీ మహేష్ మాదిగ, కనుమూరి కుర్మయ్య మాదిగ, గడ్డం కురుమయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కు సన్మానం



**ముద్ర, తాండూర్:**

వికారాబాద్ జిల్లా తాండూర్ డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డిని శాలువా కప్పి, గజమాలతో సన్మానించారు. అలాగే పట్టణంలోని యశోద నగర్ పార్కులో దొడ్డి కొమరయ్య విగ్రహం దగ్గర పలు అభివృద్ధి పనులు చేయాలని, బీరప్ప స్వామి దేవాలయం దగ్గర భక్తుల సౌకర్యార్థం తాగునీటి కొరకు బోర్ వేయించాలని, పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయించాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించి న్యాయం చేస్తానని చైర్ పర్సన్ తెలిపారు.

## ఓం శాంతి బోధనలు మానవాళికే ఆదర్శం



**ముద్ర కూకట్‌పల్లి :** ఓం శాంతి సంస్థ అందిస్తున్న శాంతి, సహనం మరియు ప్రేమ బోధనలు మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రపంచ మాన వాళికి అనుసరణీయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేశ్ అన్నారు. ఓం శాంతి సంస్థ కార్యాలయంలో నిర్వహించిన 'సుప్రీం పీస్ డిజిటల్ వెల్నెస్ విజువల్ మెడిటేషన్ స్పిర్చువల్ సెషన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. లక్షలాది మంది ఈ సంస్థ ద్వారా మానసిక ప్రశాంతత పొందుతున్నారని కొనియాడారు. రాజస్థాన్‌లోని మౌంట్ అబూ తర్వాత హైదరాబాద్‌లో ఈ సంస్థ ఇంతగా విస్తరించడానికి నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్థల కేటాయింపు, భవన నిర్మాణంలో అందించిన సహకారం మరువలేనిదని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంస్థ ఎదుగుదలకు నాటి నుంచి నేటి వరకు అందరు ముఖ్యమంత్రులు తమ వంతు కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కరుణ భాయ్, రాజు భాయ్, కుసుం తో పాటు కాంగ్రెస్ నాతతతయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ లక్ష్యం**

రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ పేర్కొన్నారు. నగరంలోని కేర్ గుడ్ హై స్కూల్ 21వ వార్షికోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వం 'ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను' ఏర్పాటు చేస్తోందని, దీనివల్ల పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య ఉచితంగా అందుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం**

ధర్మారెడ్డి కాలనీ ఫేస్–2లోని పార్కును బండి రమేశ్ స్థానిక నాయకులతో కలిసి ఆదివారం దర్శించారు. ఈ సందర్భంగా పార్కులో నీటి సౌకర్యం లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ మూసాపేట వై–జంక్షన్ వద్ద రూ.180 కోట్లతో వంతెన నిర్మాణం, అలాగే జేఎన్టీయూ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందులో భాగంగా కూకట్పల్లిలో కొత్తగా ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. కేపీహెచ్‌బీ కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిబాబా చౌదరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వినోద్, రంగ మోహన్ రావు, భాను ప్రకాష్, రజిత, పిడికిడి గోపాల్

# సామాజిక ఉద్యమాలను ఉధృతం చేయాలి

**ముద్ర, కాప్రా:**




దేశంలో దళితులపై జరుగుతున్న అన్యాయాలు, అణచివేతలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, రిజర్వేషన్ల పరిరక్షణ వంటి అంశాలలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నదని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా సమావేశం ఈసీఎల్ లోన్ని సీపీఐ జిల్లా కార్యాలయంలో చిలుముల మల్లేశం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేశ్ హాజరై మాట్లాడుతూ దళితులపై దాడులు, అగ్రకుల పెత్తందారుల దౌర్జన్యాలు పెరుగుతున్నప్పటికీ కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతోంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం సమర్థవంతంగా అమలు కావడం లేదు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వేగవంతం కావడంతో రిజర్వేషన్ల అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇది దళిత యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో దళితుల కోసం కేటాయింపులు సరైన స్థాయిలో లేవు. విద్య, ఉపాధి, భూమి పంపిణీ, గృహ నిర్మాణం, ఆరోగ్య సేవల వంటి కీలక రంగాలలో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో దళితుల జీవన పరిస్థితులు దయనీయంగా ఉన్నాయి. నిరుద్యోగం, విద్య, వైద్య,భూమి సమస్యలు తీవ్రమవుతున్నాయి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు, భూ హక్కులు, విద్యా హక్కుల కోసం దేశవ్యాప్తంగా సామాజిక ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఏర్పడింది. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ఏకమై పోరాట బాట పట్టాలి అని ఆయన పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ నగరంలో జరిగే రెండవ రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 17, 18 తేదీల్లో ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దండు రమేష్ దర్శన్ యాదగిరి పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఆహార పదార్థాలు

పాలు, పెరుగు

క్యాల్షియం అధికంగా ఉండి ఎముకలను బలంగా చేస్తాయి. జీర్ణక్రియకు కూడా సహాయపడతాయి.





# బాసర ట్రిపుల్ ఐటీ - మాట్ విజ్ ఒప్పందం

ముద్ర ప్రతినిధి, నిర్మల్:

నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ, మ్యాట్ విజ్ సంస్థతో చారిత్రాత్మక ఒప్పందం చేసుకుంది. ట్రిపుల్ ఐటీ మెటలర్జీ ఇంజనీరింగ్ విభాగం, హైదరాబాద్ కు చెందిన మాట్ విజ్ సంస్థకు మధ్య ఆదివారం ఈ ఒప్పందం జరిగింది. ట్రిపుల్ ఐటీ విసి గోవర్ధన్ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. మెటలర్జీ, మెటీరియల్ ఇంజనీరింగ్ విభాగాల్లో నూతన సాంకేతిక అంశాలను ఆవిష్కరించటం, ఉమ్మడి పరిశోధనలు చేయడమే ఈ ఒప్పందం ముఖ్య లక్ష్యం.

# సొంతింటికి వచ్చిన మల్లోజుల వేణుగోపాల్

ముద్ర, పెద్దపల్లి:

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో మెంబర్ గా దశాబ్దాల కాలం ఉద్యమ జీవితాన్ని గడిపిన మల్లోజుల వేణుగోపాల్ రావు జన జీవన స్రవంతిలో కలిసాక మొదటి సారి ఆదివారం ఉదయం ఆయన సొంతింటికి పెద్దపల్లికి వచ్చారు. సుమారు నాలుగున్నర దశాబ్దాలుగా మావోయిస్టు పార్టీలో కొనసాగిన ఆయన గత ఏడాది అక్టోబర్ లో మహారాష్ట్ర సీఎం సమక్షంలో లొంగిపోయిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన రాక కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు, స్థానికులు ఈ రోజు ఉదయాన్నే ఆయన వచ్చి బాగున్నారా అంటూ పలకరించడంతో ఆనందం వ్యక్తం చేశారు. మల్లోజుల సోదరుడు అంజయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో విషయం తెలుసుకున్న ఆయన సోదరుడిని పరామర్శించేందుకు పెద్దపల్లికి వచ్చినట్టు సమాచారం.

మల్లోజుల వేణుగోపాల్ రావు వచ్చిన విషయం తెలుసుకున్న బంధుమిత్రులు అక్కడికి వచ్చి ఆయనతో ముచ్చటించారు అయితే మల్లోజుల వేణుగోపాల్ రావు మీడి యాతోమాట్లాడేందుకు నిరాకరించారు.



# దళారుల ప్రమేయం లేకుండా ఇందిరమ్మ బిల్లులు



## - గోపాల్ రావుపేటలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ముద్ర, ధర్మారం:

దళారుల ప్రమేయం లేకుండానే ఇందిరమ్మ లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం గోపాల్ రావు పేట గ్రామంలో తాండ్ర రజిత-గంగయ్య లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం అర్హులైన పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. గోపాల్ రావు పేటలో 24 ఇండ్లు మంజూరు చేయగా ఏడు ఇళ్ల నిర్మాణం పూర్తి కావడానికి వచ్చాయని మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల బిళ్ళ బిల్లులు దళారులు ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మార్చిలో మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు నియోజకవర్గానికి మంజూరవుతాయని, అర్హత ఉన్న పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని పేర్కొన్నారు.



## ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి 'అడ్లూరి'

అపంతరం గోపాల్ రావుపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 20వ వార్షికోత్సవంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ పూజారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ. 10 లక్షలు నిధులు అందజేస్తామని మంత్రి ప్రకటించారు. గ్రామంలో పద్మశాలి సేవా సంఘం నూతన భవనానికి రూపాయలు రూ.5 లక్షలు ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గ్రామంలోని మహిళా సంఘాలకు గోదాం నిర్మాణం కొరకు స్థల సేకరణ చేయాలని ధర్మారం తహసీల్దార్ ను మంత్రి ఆదేశించారు.

గోపాల్ రావు పేటకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దూడ నర్సయ్య భార్య దూడ నర్సమ్మ ఇటీవల మరణించగా మంత్రి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# భైంసా మున్సిపల్ కమిషనర్ గా జగదీశ్వర్ గౌడ్

ముద్ర ప్రతినిధి, నిర్మల్:

నిర్మల్ జిల్లా భైంసా మున్సిపల్ కమిషనర్ గా నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి వరకు సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ ఈ బాధ్యతలు నిర్వహించారు. కొత్త పాలక వర్గం ఏర్పడిన నేపథ్యంలో జగదీశ్వర్ గౌడ్ కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ మున్సిపల్ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

# బాబ్లీ ప్రాజెక్టు నీటి విడుదల



ముద్ర, నిర్మల్:

మహారాష్ట్రలోని గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లను మహారాష్ట్ర, తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు, కేంద్ర జల వనరుల శాఖ అధికారుల సమక్షంలో ఆదివారం ఎత్తి నీటిని విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏటా మార్చి ఒకటో తేదీన ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి గోదావరిలోకి 0.60 టీఎంసీల నీటిని వదులుతారు. అందులో భాగంగా ఆదివారం ఇరు రాష్ట్రాల అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు.

# సొంతింటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

## - ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ముద్ర, వేములవాడ:




పేదల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మర్తన్ పేట, మల్కాపేట గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేయటానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. మొదటి విడతలో మండలంలో మంజూరైన 575 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేసి, ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేషనల్ మీన్స్ కం మెరిట్

# స్కాలర్షిప్‌నకు కుభీర్ విద్యార్థి ఎంపిక

ముద్ర, నిర్మల్:



నిర్మల్ జిల్లా కుభీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి సైఫుల్ల ఖాన్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ కు (ఎన్ఎంఎంఎస్) ఎంపికయ్యాడు. మండల కేంద్రం కుభీర్ కు చెందిన షాబాజ్ ఖాన్-నూర్జహా దంపతుల కుమారుడు సైఫుల్ల ఖాన్ గత ఏడాది నవంబర్ లో నిర్వహించిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష రాశాడు. 28వ తేదీ ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలు వెల్లడయ్యాయి. సైఫుల్లా ఖాన్ ఎన్ఎంఎంఎస్ కు ఎంపిక కావడంతో అతనికి ఉన్నత చదువుల కోసం ప్రతి విద్యా సంవత్సరం రూ.12 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వంలోని మానవ వనరుల అభివృద్ధి శాఖ ఈ స్కాలర్షిప్ అందజేస్తుంది.

విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్ల గంగాధర్, గైడ్ టీచర్ బారే శ్రీనివాస్, ఉపాధ్యా యులు, సర్పంచ్ కందూరి సాయినాథ్ తదితరులు అభినందించారు. ముధోల్ నియోజకవర్గం లోని అన్ని పాఠశాలల నుండి విద్యార్థులు ఈ పరీక్షలు రాసిన ప్పటికి తాండూరు మండలం బోసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ఒకరు, కుభీర్ నుండి సైఫుల్లా ఖాన్ ఎంపికవ డం అభినందనీయమని పేర్కొన్నారు.

# ఇసుక తరలిస్తున్న లారీల పట్టివేత

ముద్ర, నిర్మల్:

మహారాష్ట్ర నుంచి బాసర మీదుగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను బిదిరెల్లి గ్రామ సమీపంలో ఆదివారం రెవెన్యూ అధికారులు పట్టుకు న్నారు. అనంతరం పోలీసులు లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పవన్ చంద్ర మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇసుకను తరలించడం నేరమని, ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తెలంగాణ పీడీ, పీఈటీల ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గం

ముద్ర, ఆదిలాబాద్:



తెలంగాణ పీడీ, పీఈటీల అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ధూమర్ల నిరంజన్ హాజరై ఎన్నికైన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా అధ్యక్షుడిగా సీహెచ్ కాంతారావు, పీడీ జడ్పీహెచ్ఎస్ పొచ్చెర, ప్రధాన కార్యదర్శిగా ఎన్ స్వామి జడ్పీ హెచ్ఎస్ భీమ్సరి, కోశాధికారిగా ఏ.సత్య నారాయణ గౌడ్, పీడీ జడ్పీహెచ్ఎస్ పెండలవాడ, ఉపాధ్యక్షులుగా బి.గోపాల్, పీడీఏ హెచ్ ఎస్ మామిడి జె.అశోక్ మేడిగూడ, జాయింట్ సెక్రటరీలుగా ఆర్ మోహన్ సింగ్, వినోద్ పీఈటీ మైనారిటీ స్కూల్ ఆదిలాబాద్, సంఘం గౌరవ సలహాదారుగా దయానంద్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి పి.శంకర్ నాయక్ ప్రకటించారు.

# క్యాతనపల్లి దాడి ఘటనలో మరో ముగ్గురి అరెస్ట్



ముద్ర, మంచిర్యాల:

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే.. ఈ దాడి ఘటనలో మరో ముగ్గుర్నని రామకృష్ణాపూర్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఏ6 మేడిపల్లి సంపత్, ఏ9 బద్దారు సూరిబాబు, ఏ14 ముస్తఫాలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించడంతో ఆదిలాబాద్ జైలుకు తరలించారు. కాగా ఇదే కేసులో కొత్తగా మరో 10 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తోపాటు మరో ముగ్గుర్ని అరెస్టు చేయగా ఆదిలాబాద్ జైల్లో రిమాండ్‌లో ఉన్నారు.

# బైక్ చెట్టును ఢీకొని ఇద్దరి మృతి

ముద్ర, ఆదిలాబాద్:

ద్విచక్రవాహనం చెట్టును ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదం ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ధనోర సమీపంలో జరిగింది. ఎస్సై సాయన్న తెలిపిన ప్రకారం.. ఉట్నూరు మండలం సాలెవాడకు చెందిన నైతం జంగుబాయి (62), ఆదిలాబాద్ జిల్లా కేంద్రం కొమురం భీం కాలనీకి చెందిన యువకుడు ఆడ విజయ్ (28) ఆదిలాబాద్ నుంచి ఇంద్రవెల్లి వైపునకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఇంద్రవెల్లి మండలం ధనోర సమీపంలోకి రాగానే ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.

ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మాదిగ అమరవీరులకు ఘన నివాళి

ముద్ర, కరీంనగర్:

ఆదివారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కొవ్వొత్తులు వెలిగించి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో ప్రాణాలర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా సాగిన పోరాటంలో ఎంతోమంది ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాల వల్లే నేడు ఎస్సీ వర్గీకరణ ఫలాలు దక్కుతున్నాయని నాయకులు కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పుతో లభించిన ఈ చారిత్రాత్మక విజయాన్ని అమరవీరులకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మాదిగ జాతి బిడ్డలు ఉన్నత విద్యావంతులై అభివృద్ధి చెందడమే వారికిచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు వర్ధినేని రవీందర్రావు, బొరగాల మొగిలి, మహ్మద్ ఖలీక్ హుస్సేన్, బండ వెన్నెల ప్రవీణ్. ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ తడికమళ్ల శేఖర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, మహిళా నాయకురాలు ప్రియదర్శిని, వేల్పుల రత్నం, సీనియర్ నాయకులు కలవల మల్లయ్య, కుమార్, సమ్మయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఆహార పదార్థాలు

గుడ్లు

ప్రోటీన్ సమృద్ధిగా ఉండి కండరాల వృద్ధికి సహా-యపడతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఔదార్యం

- వెలుగుమట్ల బాధితులకు భోజనాలు

**ముద్ర, ఖమ్మం:**



ఖమ్మం నగర శివారు వెలుగుమట్లలోని భూదాన్ భూమిలో ఇల్లు కోల్పోయిన బాధితులకు బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు వరసగా 4వ రోజు కూడా బీఆర్ఎస్ పార్టీ భోజనాలను సమకూర్చింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఆదివారం వెలుగుమట్ల బాధితులకు అన్నదానం చేశారు. పునరావస కేంద్రాల్లో తలదాచుకుంటున్న తమకు కనీస సదుపాయాలు కూడా కల్పించడం లేదని బాధితులు వాపోతున్నారు. ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చి సమయానికి భోజనాలు, మంచినీళ్లు అందిస్తూ అండగా ఉంటున్నారని అభినందిస్తున్నారు. వెలుగుమట్ల బాధితులకు కనీస సదుపాయాలే కాకుండా.. న్యాయపరమైన సహకారాన్ని కూడా అందజేస్తామని టిఆర్ఎస్ నేతలు హామీ ఇచ్చారు. బాధితులు అధైర్యపడకుండా ఉండాలని భరోసా కల్పించారు. తమకు నాలుగు రోజుల నుంచి దగ్గరుండి భోజనాలు, మంచినీళ్లు అందజేస్తూ అండగా ఉంటున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు బాధితులు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర పిఎ సయ్యద్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నేతలు పగడాల నరేందర్, ఆసిఫ్, బురాన్, రవన్న యూత్ సభ్యులు నానబాల హరీష్, వరాల గణేష్, సాయి, రాజేష్, జగదీష్, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి రోడ్డు పనుల పరిశీలన

**ముద్ర ప్రతినిధి, బీబీనగర్:**



బీబీనగర్ మండలం రాఘవాపూర్ గ్రామం నుంచి లక్ష్మిదేవి గూడెం, బ్రాహ్మణపల్లి మీదుగా ఎర్రబెట్టి తండావరకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి సహకారంతో ప్రారంభమైన సిమెంట్ రోడ్డు పనులను ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పొట్టోల శ్యామ్ గౌడ్ బీబీనగర్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ రహదారి చుట్టు ప్రక్కల గ్రామాలకు ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నాణ్యత తో పాటు త్వరతగతిన రోడ్డు పనులు పూర్తి చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి వారు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మిడి ఇంద్రా రెడ్డి, గూడూరు మహిపాల్ రెడ్డి, సర్పంచ్ లు సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, జిల్కపల్లి భాను సుధాకర్, ఉప సర్పంచ్ లు సిలివేరు కవిత మహేష్, జిల్లాల మహిపాల్ రెడ్డి, కొక్కలగొండ బాలయ్య, మాజీ సర్పంచ్ రక్తని కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ అంబటి చంద్రయ్య ,వార్డ్ సభ్యులు తొర్పునూరి రవి గౌడ్ , న్యాలపట్ల అజయ్ గౌడ్,దొడ్డి జ్యోతి మహేష్ ,మేకల కుమార్ , గుర్రం నవీన్ రెడ్డి ,రక్తని మల్లేష్ , ప్రసాద్, రమేష్, జిల్కపల్లి మహేష్ ,మల్లేష్ ,వీరేష్ ,కొక్కలగొండ దయాకర్ ,పురుషోత్తం , ఆంజనేయులు ,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు దూరంగా ఉండాలి

- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**ముద్ర, సూర్యాపేట:**



హోలీ పండుగ సందర్భంగా ఉత్సవం జరుపుకునే వారు ప్రమాదాలకు దూరంగా ఉంటూ సంతోషకర వాతావరణంలో కలిసిమెలిసి జరుపుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. రహదారులపై క్రమశిక్షణతో ఉండాలి అని కోరారు. రంగులు చల్లుకునే సమయంలో పరిసరాలను గమనించాలని కోరారు. రంగులు ఇష్టపడని వ్యక్తులపై బలవంతంగా రంగులు చల్లవద్దు అని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపకూడద కోరారు. ఉత్సవం విషాదం కాకూడదు అని అన్నారు. రసాయన రంగులు ఉపయోగిస్తే అనారోగ్యం కలిగే అవకాశం ఉన్నది, కావున సంప్రదాయ రంగులతో హోలీ జరుపుకోవాలని కోరారు. నివాసాలపై, ప్రార్థనా మందిరాలపై రంగులు చల్లకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నదని, గుంపులుగా చేరడం, సభలు, సమావేశాలు, ఊరేగింపులపై నిషేధాజ్ఞలు ఉన్నాయని ఎస్పీ గుర్తు చేశారు.

## నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**

భువనగిరిలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్ లో ఆదివారం భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు వేద ఆశీర్వచనం సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, వెంకటేశ్వర శర్మ ఆశీర్వాదంతో ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ కర కమలములచే నూతనంగా ఎన్నుకోబడిన మంచికి మారుపేరు స్నేహశీలి ఆపదలో ఆదుకునే భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పొత్తంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు మిగతా 33 మంది కౌన్సిలర్లకు వేద ఆశీర్వచనం మేమెంటో శాలువా దండతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, కార్యదర్శి దిండిసత్యం, ట్రెజరర్ శ్యాంసుందర్ ఘటాని, ప్రోగ్రాం చైర్మన్ గాదె శ్రీనివాస్, కో చైర్మన్ పోకల సోమన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల రాములు, మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్, బెల్లీదే వెంకటేష్, పసుపునూరి నాగభూషణం, మంచాల రిషికేష్, చామ రవీందర్, మంచుకొండ వినోద్, చింతా రవి, రావుల శ్రీధర్, సుధాకర్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీవారి తిరువీధి ఉత్సవం

**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**

కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. మనిమయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనం, విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఆదివారం సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహ ప్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.



## ఆత్మ బలిదానాల త్యాగ ఫలమే వర్గీకరణ

**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**



మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బూసి మహేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ హాజరై అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 సంవత్సరాల నుండి ఏబిసిడి వర్గీకరణ సాధనకై పోరాడి వారి ఆత్మ బలిదానాల త్యాగ ఫలమే ఈ నాటి వర్గీకరణ అని, నేటి వర్గీకరణ అమరులకు అంకితం అని అమరులను స్మరించుకున్నారు. మార్చి 27న నిర్వహించే ఎస్సీ సంక్షేమ పథకాల సాధనకై నిరాహార దీక్ష కరపత్రాన్ని ఆవిష్కరించారు. మార్చి 9న అన్ని జిల్లా కలెక్టరేట్లకు సంక్షేమ పథకాల అమలుకై మెమోరెండం ఇవ్వాలని జిల్లా నాయకులకు సూచన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కూరెళ్ళ రమేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి, బైరపాక నాగరాజు మాదిగ, మాదిగ యువసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసగల్ల రమేష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం, బైరపాక సురేష్, మోటకొండూరు మండల అధ్యక్షులు వంగపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డులు నమోదు చేసుకోవాలి



**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**

మండలంలోని తాజ్ పూర్ పంచాయతీ కార్యాలయం వద్ద ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కార్డులు ఆన్లైన్ లో నమోదు కేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ తెలిపారు. హెచ్ఈఎస్ పిఎల్, డిబిఎస్ 2.0 వారి సౌజన్యం తో 4రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, వార్డు సభ్యులు పల్లెపాటి క్రిష్ణ, బొమ్మారపు రామక్రిష్ణ, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ' గృహ ప్రవేశం

**ముద్ర ప్రతినిధి, బీబీనగర్:**

బీబీనగర్ మండలం రాఘవరావులో ఆదివారం గొలనుకొండ పద్మ శ్రీశైలం, జొర్రిగల భాగ్యమ్మ ఆంజనేయులు, చిక్క ఉమారాణి వెంకటేష్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సిలివేరు కవిత మహేష్ ,వార్డ్ సభ్యులు తొర్పూనూరి రవి గౌడ్, న్యాలపట్ల అజయ్ గౌడ్, కొమ్ము మంగమ్మ నరేందర్, గ్రామశాఖ అధ్యక్షులు మేకల కుమార్, నాయకులు రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్, రక్తని మల్లేష్ ,పాములపర్తి కృష్ణ పాల్గొన్నారు..

## గుంతల పూడ్చి వేత

**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**

భువనగిరి పట్టణంలోని 22వ వార్డులో నల్లగొండ చౌరస్తా న్యూ రాంనగర్ లో ప్రమాదకరంగా మారిన రహదారి గుంతలను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆదివారం 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ రోడ్లు భవనాల శాఖ అధికారులతో మాట్లాడి పూడ్చి వేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, 8వ వార్డు కౌన్సిలర్ తాహెరా మజర్ పాషా, బట్టు మహేందర్, వరుణ్, సాదిక్, సాయి రత్నాకర్ శివతేజ రోడ్లు భవనాల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## కరాటే ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్

ముద్ర, ఖమ్మం: ఇటీవల ముంబైలో జరిగిన అండర్ 14 కరాటే ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్ కె అద్నాన్ ను ఆదివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కుమారుడ్ని ప్రోత్సహిస్తున్న తండ్రి యాసిన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ కిషోర్, టీ ఎన్ జి వి ఏ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా అధ్యక్షులు డివి సత్యనారాయణ, సంతోష్ సన్మానించారు.

## సోమయ్య ను పరామర్శించిన కోదండరాం



**ముద్ర, ఖమ్మం:**

ఇటీవ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ ఉద్యమకారుకు, తెలంగాణ ఉద్యమ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య, అతని భార్యను తెలంగాణ జనసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరాం ఆదివారం పరామర్శించారు. ఖమ్మంలో జరిగిన బీసీ సదస్సుకు హాజరైన కోదండరాం బత్తుల సోమయ్యకు రోడ్డు ప్రమాదం జరిగిందని విషయం తెలియడంతో ఖమ్మం రూరల్ ఆటోనగర్ లోని అతని నివాసం వద్దకు వెళ్ళారు. రోడ్డుప్రమాద వివరాలు, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎన్జీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు కూరపాటి రంగరాజు, తెలంగాణ జనసమితి జనరల్ సెక్రెటరీ నిజ్జన రమేశ్, జంగిపల్లి రవి, తునికిపాటి చారీ, కుక్క సత్యం, బొల్లికొండ పాపయ్య, తునికి పాటి లక్ష్మాచారి, కాలింగ్ గురవయ్య, జంపాని అంజయ్య, లక్క పిచ్చయ్య, రామస్వామి, అశోక్ సింగ్, ఎస్కే ఆఫ్జల్, వడిత్య రాజేష్ నాయక్, రామ్మూర్తి, అంబాల రామారావు, ఊళ్లోజు వెంకన్న, బిక్షమాచారి, కూరపాటి కృష్ణమూర్తి, తుడుం వీరబాబు, మంగీలాల్, ఒడ్డబోయిన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటరెడ్డి, శెట్టినరసింహారావు, పాలకుర్తి కృష్ణ, శెట్టి నరసింహారావు, అరుణ, మీరే నాగయ్య, మనికంటి నాగభూషణం, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ కు సన్మానం

**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**



భువనగిరి మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, 19 వ వార్డు కౌన్సిలర్ బండారు స్వర్ణలత, 20 వ వార్డు కౌన్సిలర్ పచ్చాల జగన్మోహన్ లను ఆదివారం పట్టణ కుమ్మరి సంఘం అధ్యక్షులు చిన్నగారి బాలరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత



**ముద్ర, భువనగిరి ప్రతినిధి :**

భువనగిరి పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆరెకటిక సంఘం అధ్యక్షులు హీరే కార్ శ్రీను ఆధ్వర్యంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్ కి ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరే కార్ శ్రీను మాట్లాడుతూ ఆరెకటిక సంఘం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పట్టణ అభివృద్ధిపై చైర్మన్ దృష్టి సారించాలని మా సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంఘం నాయకులు హీరే కార్ శేఖర్, గట్కరి శ్రీకాంత్, ఇల్లు గౌలికార్ నర్సింగ్, మంతూర్ కార్ రాము, జయ కృష్ణ, బబ్లు, రాజేశ్వర్, సాయికిరణ్, అమిత్ పాల్గొన్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
సోమవారం 02.03.2026
www.mudranews.in | @mudranews



**ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఆహార పదార్థాలు**

ఓట్స్, మిల్లెట్స్ (సిరిధాన్యాలు)



ఫైబర్ ఎక్కువగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. బరువు నియంత్రణకు ఉపయోగపడతాయి.

# భూ సమస్యలకు మోక్షమెప్పుడో..?

**- కార్యాలయాల చుట్టూ అన్నదాతల చక్కర్లు**
**- పరిష్కారంలో నత్తనడకపై ఆగ్రహం**




**ముద్ర, హైదరాబాద్:** మెదక్ జిల్లాలో వేలాది మంది రైతులు భూ సమస్యలతో సతమతమవుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి సరైన అవకాశాలు లేకపోవడంతో భూభారతి వ్యవస్థను తీసుకొచ్చామని ప్రభుత్వం ప్రకటించినా, భూసమస్యలు మాత్రం యథాతథంగానే ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతేడాది జిల్లాలో గ్రామస్థాయిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వేలాది మంది రైతులు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో సమర్పించారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల పైచిలుకు దరఖాస్తులు అందగా, ఇప్పటివరకు వాటిలో 10 శాతం కూడా పరిష్కారం కాలేదని తెలుస్తోంది.

## 20 వేలకుపైగా దరఖాస్తులు పెండింగ్

జిల్లాలో ప్రధానంగా సాదాబైనామాలు, లావణి పట్టాల మార్పిడికి సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చాయి. అదనంగా పేర్ల మార్పిడి, భూమి పరిమాణ సవరణ వంటి అంశాలపై మరో 5 వేల వరకు దరఖాస్తులు ఉన్నాయి. అధికారులు ముందుగా సాదాబైనామాల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని చెబుతున్నా, ప్రక్రియ మాత్రం నత్తనడకన సాగుతోంది.

సాదాబైనామా కేసుల్లో భూమి విక్రయించిన రైతు డబ్బులు అందుకున్నట్టు అంగీకరిస్తేనే పట్టా మార్పిడి జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం భూమి ధరలు పెరగడంతో గతంలో అమ్మిన రైతులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది. దీంతో వేలాది కేసులు నిలిచిపోయాయి.

లావణి పట్టాల మార్పిడి కూడా భారీగా పెండింగ్‌లో ఉంది. ప్రభుత్వ భూమిని పేదలకు ఇచ్చినప్పటికీ, యజమాని మరణిస్తే వారసుల పేర్లకు మార్పిడి జరగడం లేదు. ఉమ్మడి కుటుంబాల్లో విభజన సమస్యలు, విక్రయాల అనంతరం పేర్ల మార్పు లేకపోవడంతో పలువురు రైతులు ప్రభుత్వ పథకాల నుంచి దూరమవుతున్నారు.

## అధికారుల తప్పిదాలతో రైతులకు కష్టాలు

క్షేత్రస్థాయిలో కొందరు వీఆర్‌ఓలు గతంలో చేసిన తప్పిదాలు ఇప్పుడు రైతులకు ఇబ్బందిగా మారాయి. ఒకరి పేరున్న భూమిని మరొకరి పేరుకు మార్చడం, రికార్డుల్లో పొరపాట్లు చేయడం, భూమి పరిమాణాల్లో తేడాలు చూపించడం వంటి సమస్యలు ఎక్కువయ్యాయి. ఈ తప్పులను సరిచేయించుకోవడానికి రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.

ధరణి స్థానంలో భూభారతి తీసుకొచ్చినా, భూ సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణ చర్యలు తీసుకుని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# బీవీఆర్ఐటీ కళాశాలలో భగ్గీల పోటీ




**ముద్ర ప్రతినిధి, మెదక్:** నర్సాపూర్ బీవీఆర్ఐటీ కళాశాలలో ఆదివారం భగ్గీల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలంటే కష్టపడే తత్వం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్నెళ్లుగా రేషన్ తీసుకోని లబ్ధిదారులు

**- వివరాలు సేకరిస్తున్న అధికారులు**

**జిల్లాలో ఇదీ సంగతి**
**రేషన్ దుకాణాలు: 759**
**కార్డుల సంఖ్య : 4,71,419**
**యూనిట్ల సంఖ్య (సభ్యులు): 15,91,728**



**ముద్ర, నిజామాబాద్:** నెలానెలా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు తీసుకోవడం లేదు. ఆయా కార్డుల వివరాలపై అధికారులు దృష్టి పెట్టారు. ఎందుకిలా జరుగుతుందో ఆరా తీస్తున్నారు. అనర్హులను గుర్తిస్తే కార్డు రద్దు చేయనున్నారు. ఒకవేళ అర్హులకు సమస్యలుంటే పరిష్కరిస్తారు.

జిల్లాలోని రేషన్ లబ్ధిదారుల్లో వరుసగా ఆరు నెలలుగా ఎవరెవరు బియ్యం తీసుకోవట్లేదో, ఆ వివరాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ కార్యాలయ లాగిన్‌కు పంపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయనున్నారు. కార్డుదారులు స్థానికంగా ఉన్నారా? లేదా ఇతర ప్రాంతానికి వలస వెళ్లారా? అనర్హులు ఉన్నారా అని వివరాలు సేకరించనున్నారు.

## ఎందుకు తీసుకోవడం లేదో ఆరా..

ప్రభుత్వ పథకాల అమలుకు రేషన్ కార్డును ప్రామాణికంగా సుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక కొత్త కార్డులను మంజూరు చేస్తోంది. పాత కార్డుల్లోనూ పేర్ల నమోదుకు అవకాశం కల్పిస్తోంది. దీంతో వేలాది కార్డులను కొత్తగా పొందారు. వీరిలో చాలామంది బియ్యం తీసుకునేందుకు రావట్లేదు. దీనికి కారణాలేమిటో గుర్తించాలని అధికారులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వరుసగా ఆరు నెలలుగా తీసుకోకుంటే, ఎందుకో ఆరా తీయాలని సూచించింది. అర్హులకు సమస్యలున్నా పరిష్కరించాలని తహసీల్దార్ సిబ్బందికి ఉన్నతాధికారులు సూచించారు.

## విచారణ చేయకుండానే మంజూరు..

గతంలో పలు దరఖాస్తులపై ఆర్ఐలతో క్షేత్రస్థాయిలో విచారణ చేయించలేదనే విమర్శలున్నాయి. కొన్ని మండలాల్లో కార్డులకు రూ.2 వేల వరకు వసూలు చేశారనే ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. పలువురు అనర్హుల చేతికి రేషన్ కార్డులు చేరాయి. ఈ నేపథ్యంలో విచారణలో అనర్హుల లెక్క తేలుతుంది. పూర్తిస్థాయి మార్గదర్శకాలు రావాల్సి ఉందని పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారులు పేర్కొన్నారు.

# ప్రజలకు వాస్తవాలు తెలియాలి

**- మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అక్రమ అరెస్టులు అంటున్నారని, కాని జరుగుతున్న పరిణామాలన్ని ఓడిపోయిన వ్యక్తులు సానుభూతి పొందడానికే చేస్తున్న కుట్రలని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు నుంచి పోటీ చేసిన తనపై దాడి చేసేందుకు పదుల సంఖ్యలో మాజీ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ ఆయన అనుచరులతో తమ మద్దతుదారులైన ఓ మహిళ ఇంటి ముందు చేరి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆమెను పరామర్శించేందుకు వచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే అక్కడికి వచ్చింది డబ్బులు పంచేందుకు కాదన్నారు. ఆయనకు డబ్బులు పంచాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని, పట్టణానికి కావాల్సిన నిధులను సైతం తీసుకు వస్తున్నాని తెలిపారు. ఇవన్నీ చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. మెదక్ నియోజకవర్గంలోని మెదక్, రామయంపేట్ మున్సిపాలిటీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడానికి స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కారణమని పేర్కొన్నారు. తనపై దాడి జరిగిన రాత్రి ఏం జరిగిందనే వాస్తవాన్ని ప్రజలకు ఎందుకు తీసుకెళ్లలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు. మల్లిఖార్జున్ గౌడ్ తన అనుచరులను గుంపులుగా ఏర్పాటుచేసి ఎవరు వస్తే వారిపై దాడులు చేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. సిద్దిపేటలో హరీష్ రావు వేసిన స్కెచ్ ను ఇక్కడ అమలు చేశారన్నారు. తనపై గొడ్డలి తీసుకుని భయభ్రాంతులకు గురి చేసి చంపే కుట్ర చేశారన్నారు. దాడి చేసిన వారిపై ఏలాంటి ఫిర్యాదు చేయలేదని, మీరే ఫోటో లు, వీడియోలు తీసి ఫోన్ ద్వారా షేర్ చేశారన్నారు. ఎమ్మెల్యే వాహనంపై, తనపై దాడులు జరిగిన విషయం వాస్తవం కాదా, మీ కళ్లకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. జరిగిన దాడిపై ఎక్కడ స్పందించకూడదని, దీనికి ప్రజలే సరైన సమాధానంగా ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారని చెప్పారు. ఏ ఒక్కరిపై కూడా ఫిర్యాదు చేయలేదన్నారు. వారికి బెయిల్ ఎందుకు రాలేదు, మీకు బెయిల్ ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. జైల్లో ఉన్న వారి కుటుంబ సభ్యుల సానుభూతి పొందేందుకే ఇలాంటి డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇక మీదట కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే, హనుమంతరావులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, పార్టీ పట్టణ అధ్యక్షుడు గంగాధర్, కౌన్సిల్లర్లు హరిత, సంపత్, మన్సూర్, మాజీ కౌన్సిలర్లు మధుసూదన్ రావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వన దుర్గ సేవలో రాష్ట్ర కమిషనర్



**ముద్ర ప్రతినిధి, మెదక్:** రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ రాహుల్ రాజ్ (మెదక్ మాజీ కలెక్టర్) శనివారం ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం ఎంతో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధికెక్కిందన్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతోందన్నారు. మహిమాన్విత వన దుర్గ భవాని అమ్మవారి ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# 9 మంది అరెస్ట్



**ముద్ర ప్రతినిధి, మెదక్:** కౌడిపల్లి మండలం బుజరంపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 9 మంది జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.28, 296 నగదు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిని వడ్ల ఎల్లం, వంజరి మల్లేశం, ఉసికె దుర్గేష్, బక్క వీరేశం, మహంకాళి ప్రకాష్, గుడాల హరి, పనిముక్కలా రామ్ శశిధర్ గౌడ్, గంగారాం మల్లేశం, జాతీగరి కృష్ణగా పోలీసులు గుర్తించారు. వారిని కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్




**ముద్ర ప్రతినిధి, మెదక్:** మండల కేంద్రం చేగుంటలో డబ్బుల కోసం భార్యను హత్య చేసిన భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం 2015లో మృతురాలు వరలక్ష్మి, నిందితుడు ముతా త్రిమూర్తులకు రెండో వివాహం జరిగింది. వివాహానంతరం నిందితుడు ఇల్లరికం వచ్చి చేగుంటలో ఉన్నాడు. వీరికి దుర్గాప్రసాద్ (10) కుమారుడు ఉన్నాడు. రెండు సంవత్సరాల క్రితం కుటుంబ పోషణ కోసం వరలక్ష్మి కాళ్ళకల్ ఐటీసీ కంపెనీలో ఉద్యోగానికి వెళ్లడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో నిందితుడు పని చేయకుండా ఇంట్లోనే ఉంటూ భార్యను డబ్బుల కోసం వేధించేవాడు. తరచూ జరిగే గొడవలతో భార్యపై ద్వేషం పెంచుకున్న నిందితుడు ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. ఫిబ్రవరి 21న అర్ధరాత్రి భార్య, కుమారుడు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న పారతో వరలక్ష్మి తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం మృతురాలి వద్ద ఉన్న 39.55 గ్రాముల బంగారు పుస్తెలతాడు, రూ.5 వేల నగదు, సెల్ ఫోన్ తీసుకుని అన్నవరం పారిపోయాడు. సమాచారం మేరకు రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఆదివారం ఉదయం చేగుంట బస్టాండ్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి బంగారు పుస్తెలతాడు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెంకట్ రాజ గౌడ్ వివరించారు.

ఈ కేసును ఛేదించిన రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, ఎస్సై భిక్యా నాయక్, కానిస్టేబుళ్లు భాస్కర్, రాజశేఖర్, సాజిద్ అలీ, హోంగార్డ్ రవీందర్‌లను మెదక్ ఎస్పీ అభినందించారు.

# నేడు యథావిధిగా ప్రజావాణి

**- మెదక్ కలెక్టర్ ప్రతిమాసింగ్**



**ముద్ర ప్రతినిధి, మెదక్:** మెదక్ కలెక్టరేట్ లో సోమవారం యథావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని కలెక్టర్ ప్రతిమాసింగ్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులందరూ సమయ పాలనతో తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలని ఆదేశించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
సోమవారం 02.03.2026
www.mudranews.in | @mudranews



### ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఆహార పదార్థాలు

వెల్లుల్లి

హృదయ ఆరోగ్యాన్ని కాపాడి రక్తపోటును తగ్గిస్తుంది. ఇన్ఫెక్షన్లను దూరంగా ఉంచుతుంది.



# గల్ఫ్ దేశాలకు విమాన సర్వీసులు రద్దు

**- ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో శంషాబాద్ నుంచి ప్రధాన సర్వీసుల నిలిపివేత**

**- దోహా, అబుదాబి, జెడ్డా వంటి నగరాలకు వెళ్లాల్సిన విమానాలు రద్దు**



**ముద్ర, తెలంగాణ బ్యూరో:**
ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా మిడిల్ ఈస్ట్ కంట్రీస్ పై తీవ్ర ప్రభావం పడింది. ముఖ్యంగా ఇరాన్ భీకర దాడులకు పాల్పడుతుండటంతో అనేక దేశాలు తమ గగనతలాలను మూసివేశాయి. ఇరాన్, అమెరికా– ఇజ్రాయెల్ మధ్య తలెత్తిన తీవ్ర యుద్ధ ఉద్రిక్తతలు అంతర్జాతీయ విమానయాన రంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా మిడిల్ ఈస్ట్ దేశాలు తమ గగనతలాన్ని మూసివేయడంతో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై దీని ప్రభావం పడింది. శంషాబాద్ నుంచి దోహా, అబుదాబి, జెడ్డా, సౌదీ అరేబియాలోని ఇతర ప్రధాన నగరాలకు వెళ్లాల్సిన పలు విమాన సర్వీసులు తాజాగా రద్దయ్యాయి. ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎయిర్ ఇండియా ఇప్పటికే మిడిల్ ఈస్ట్ దేశాలకు తమ సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అంతర్జాతీయ గణాంకాల ప్రకారం, గత నెల 28న ఒక్కరోజే మిడిల్ ఈస్ట్ వ్యాప్తంగా సుమారు 900 నుంచి 966 విమాన సర్వీసులు రద్దు కాగా, ఆదివారం కూడా మరో 716 నుంచి 800 పైగా విమానాలు రద్దయ్యాయి. భారత విమానయాన రంగంపై కూడా దీని ప్రభావం భారీగా పడింది. దేశవ్యాప్తంగా ఈ నెల 28 నాటి 410 రద్దులకు తోడు, ఆదివారం మరో 444 విమానాలు రద్దయ్యాయి. ఇందులో ప్రధానంగా ఇండిగో, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలకు చెందిన సర్వీసులు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. ఈ సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ప్రయాణికుల కోసం కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందే తమ విమాన స్థితిని ఎయిర్‌లైన్స్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా తప్పనిసరిగా సరిచూసుకోవాలని సూచించింది. రద్దు అయిన విమానాలకు సంబంధించి పూర్తి రీఫండ్ లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కోసం సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని కోరింది. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరమైతే తప్ప ఈ దేశాలకు ప్రయాణాలను వాయిదా వేసుకోవడం ఉత్తమమని డీజీసీఏ స్పష్టం చేసింది.

**అప్రమత్తంగా ఉండండి : మంత్రి పొన్నం**

గల్ఫ్ దేశాల్లో యుద్ధం దృష్ట్యా రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయా దేశాల్లో చాలా మంది తెలంగాణ వాళ్లు ఉన్నారనీ, ఈ నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో క్షేమంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తెలంగాణ ఎన్నారై అడ్వైజరీ కమిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర సహకారంతో రాష్ట్ర ప్రజలను స్వదేశా నికి రప్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**అయ్యన్న.. ఆరా**

గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగువారి భద్రతపై ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సుమారు 50 వేల మంది వరకు బహ్రెయిన్‌లో వివిధ ఉద్యోగాలు చేస్తున్నారు. ముఖ్యంగా నర్సీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన అనేక మంది ఉపాధి నిమిత్తం బహ్రెయిన్ వెళ్లారు. ఎన్నారై శెట్టి సతీశ్ కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా ఫోన్ చేసి, అక్కడి తెలుగువారి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. బహ్రెయిన్లో ఉన్న తెలుగు వారంతా అప్రమత్తంగా ఉండాలని, స్థానిక ప్రభుత్వ సూచనలు తప్పకుండా పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని సూచించారు. ఎటు వంటి ఆపద వచ్చినా ఏపీఎ న్ఆర్టీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ సాయం అందించేందుకు సిద్ధంగా ఉందని భరోసా కల్పించారు.

# మా రిసెప్షన్ కు రావద్దు

**- విజయ్ దేవరకొండ - రష్మిక ప్రకటన**



**ముద్ర న్యూస్:**
టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ – రష్మిక మందన్న ల వివాహం ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. మార్చి 4న హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో భారీ వెడ్డింగ్ రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్‌కు పోలీసులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకకు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, జాతీయ స్థాయి అతిథులు హాజరవుతారని సమాచారం. దీంతో ఈ ఈవెంట్ హై ప్రొఫైల్ కార్యక్రమంగా మారింది. అయితే ఈ సమయంలోనే విజయ్ – రష్మిక కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. మీ ప్రేమ మాకు ఎంతో విలువైనది. అయితే మీ భద్రత కూడా మాకు ముఖ్యమే. ఆహ్వానం లేని వారు వచ్చి ఇబ్బందులు పడొద్దు. అభిమానుల ఆశీస్సులు ఎక్కడ ఉన్నా తమకు అందుతాయి. ఆహ్వానం లేనివారు రావొద్దు' అని విజయ్ – రష్మిక జంట అభిమానులకు స్పష్టంగా తెలిపారు.

# నగలు చోరీ

**ముద్ర ప్రతినిధి మెదక్:**
మెదక్ మండలం మంబోజిపల్లి సంతలో శనివారం సాయంత్రం 5 తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన కొల్చారంకు చెందిన భార్య భర్తలు చింతలగారి శ్రావణి, ప్రవీణ్ మెదక్ నుంచి తిరుగు ప్రయాణంలో మంబోజిపల్లి సంతలో కూరగాయలు తీసుకోవడానికి వెళ్లారు. తమ వద్ద హాండ్ బ్యాగులో ఉన్న రూ.8లక్షల విలువ గల నెక్లెస్ 2.5 తులాలు, నల్లపూసలు 2 తులాలు, మాటీలు, చెవి కమ్మలు అర తులం చోరి జరిగాయి. మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సై లింగం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్ని మతాలను సమానంగా గౌరవిస్తాం

**- సమాచార లోపంతోనే శారదా పీఠం భూములపై గందరగోళం**

**- పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకుటాం**

**- మంత్రి శ్రీధర్ బాబు**



**ముద్ర, హైదరాబాద్:**
రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తోందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఆదివారం కోకాపేట్ లోని శ్రీ శారదా పీఠాన్ని సందర్శించి.. అక్కడి రాజ శ్యామల అమ్మవారి ఆలయం, ఇతర నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఉత్తర పీఠాధిపతులు స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడుతూ కోకాపేట్‌లోని శ్రీ శారదా పీఠం భూముల వ్యవహారంలో 'సమాచార లోపం' వల్లే గందరగోళం తలెత్తిందన్నారు. ఆ భూములు పీఠానికే చెందుతాయని, ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. పీఠం అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వానికి భేషజాలు లేవని, తప్పులు దొర్లితే ఎప్పటికప్పుడు సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అసలు విషయం తెలిసిన వెంటనే శారదా పీఠం భూముల విషయంలో జరిగిన పొరపాటును వెంటనే సరిదిద్దుకున్నామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని అడ్డు పెట్టుకొని కొందరు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. వారి రాజకీయ ఉనికి కోసం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కబ్జాకోరుల నుంచి ప్రభుత్వ భూములను కాపాడటం చూసి ఓర్వలేకే కొందరూ తమపై కావాలనే బురద చల్లుతున్నారని విమర్శించారు. బాపు ఘాట్ అభివృద్ధి విషయంలో ప్రజాభీష్టం మేరకే ముందుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని స్థానికులకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.

# లోకేష్ కు అవకాశం ఇచ్చిన చంద్రబాబు!



**ముద్ర న్యూస్:**
ఏపీలో అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. ముఖ్యంగా టీటీడీ లడ్డుకు సంబంధించిన నెయ్యి కల్తీ వ్యవహారం అధికార, విపక్షం మధ్య గట్టి దుమారం రేపుతోంది. శాసనసభలో కేవలం కూటమి ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. శాసనమండలిలో మాత్రం కూటమి ఎమ్మెల్సీలతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. ఎందుకంటే శాసనమండలిలో కూటమికంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం ఎక్కువ. శాసన మండలిలో గట్టి మంటలే రేగుతున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గట్టిగానే ప్రశ్నిస్తోంది. అయితే అక్కడ ఒకే ఒక్కడుగా నారా లోకేష్ నిలుస్తుండడం విశేషం.

**శాసనమండలి వైపు చూడని బాబు ..**

సాధారణంగా సీఎం చంద్రబాబు ఉభయసభల్లో పాల్గొనడం ఆనవాయితీ. కానీ ఎందుకో ఈసారి శాసనమండలి వైపు సీఎం చంద్రబాబు చూడడం లేదు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం నుంచి శాసన మండలిలో మంత్రి లోకేష్ ఎక్కువగా కనిపిస్తున్నారు. కనీసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం అటువైపుగా చూడడం లేదు. ఒకరిద్దరు మంత్రులు కూడా హాజరవుతున్నారు. కానీ వైసీపీ ఎమ్మెల్సీలకు చుక్కలు చూపిస్తున్నారు నారా లోకేష్. శాసనమండలిలో వైసీపీ పక్ష నేతగా ఉన్న బొత్సతో ఢీ అంటే ఢీ అంటున్నారు లోకేష్. మాజీ మంత్రి అంబటి రాంబాబు ను అరెస్టు చేయడాన్ని లోకేష్ సమర్థించుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీల నోటికి తాళం పడేలా గట్టిగానే ఫైర్ అయ్యారు .

**నిరూపించుకున్న లోకేష్..**

ఈనెల 7 వరకు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. ఏపీ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు కావడంతో సుదీర్ఘంగా సాగాయి. అయితే శాసనమండలిలో ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని భావించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. తమకున్న సంఖ్యా బలం ఒక వైపు.. శాసనమండలి చైర్మన్ మరోవైపు.. బొత్స సీనియారిటీ మరోవైపు.. ఇలా ముప్పేట కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టవచ్చని అంచనా వేసింది. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ లోకేష్ ధీటుగానే ఎదుర్కొన్నారు. శాసనమండలిపై లోకేష్ కు సమగ్ర అవగాహన ఉంది. ఎందుకంటే ఎమ్మెల్సీగా సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించారు. అక్కడ ఉన్న పరిస్థితులను ఆకలింపు చేసుకున్నారు. అయితే చంద్ర బాబుతో పాటు పవన్ మాత్రం.. శాసనమండలి విషయంలో లోకేష్ కు విడిచిపెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నారా లోకేష్ తనను తాను మరోసారి నిరూపించుకున్నట్లు అయ్యింది.

# తెలుగు నాడు..

**- టీడీపీ కూటమి ఏపీ పేరు మారుస్తుందా?**




**ముద్ర న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ పేరు మార్పు అన్నది ఇప్పుడు అతి పెద్ద చర్చగా ముందుకు వస్తోంది. దీనికి కారణం పక్కన ఉన్న కేరళ పేరు కాస్తా కేరళంగా మార్పు జరగడం. కేరళం అన్నది మళయాళ భాషలో ఉన్న పేరు. అది భాషకు ఇచ్చిన గౌరవం. లెఫ్ట్ కూటమి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం తమ ప్రాంతీయతను భాషను గౌరవించుకుంటూ పేరు మార్చుకుంది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం సైతం కేబినెట్ లో ఆమోదం తెలిపింది. ఇక దక్షిణాదిన చూస్తే కర్ణాటక రాష్ట్రం పేరు కూడా ప్రాంతాన్ని భాషను తెలియచేస్తోంది. అలాగే తమిళనాడు తమ అస్తిత్వాన్ని రుజువు చేసుకుంటూ ఏనాడో పేరు మార్చుకుంది. కొత్తగా ఏర్పడిన తెలంగాణా కూడా తమ భాష నుడికారానికి ప్రాంతీయ మమకారానికి చిహ్నంగా నిలిచింది. మరి ఆంధ్ర ప్రదేశ్ మాత్రం ఉత్తరాది వాసనతో హిందీ పేరు మిశ్రమంతో ఉంది. దాని మీదనే అంతా చర్చిస్తున్నారు. భాషాభిమానుల నుంచి అంతా కూడా ఏపీ పేరు మార్చాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు.

**ప్రపంచ తెలుగు సభల్లో :**

ఇదిలా ఉంటే అమలాపురం కోనసీమ జిల్లాలో జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహా సభలలో అనేక మంది వక్తలు అయితే తెలుగు తనం మనకు ధనం అంటూ చెప్పుకొచ్చారు. మహా సహస్రావధాని గరికపాటి నరసిం హారావు అయితే ఈ సభలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్ హిమాచల్ ప్రదేశ్ లా ఆంధ్ర ప్రదేశ్ ఏమిటి అని ఆయన అన్నారు. ఈ పేరులో తెలుగు లేదని ఆయన అంటూ పేరు మార్చాలని కోరారు అంతే కాదు తెలుగు నాడు అన్న పేరుని సూచించారు. పైగా దాని వెనక ఉన్న చరిత్రను కూడా చెప్పారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నపుడు ఈ ప్రతిపాదన చేశారన్నారు. ఆ విధంగా తెలుగు నాడు పేరుని మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**ఎన్టీఆర్ ప్రతిపాదన ఏమిటి :**

ఇదిలా ఉంటే 1983 నుంచి 1989 దాకా ఏడేళ్ల పాటు తొలి దఫాలో పాలించిన ఎన్టీఆర్ ఎన్నో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతీ పథకానికి తెలుగు పేరు పెట్టారు, తెలుగు విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అలాగే పాలనలో తెలుగుకు పెద్ద పీట వేశారు. అదే క్రమంలో ఆయన ఆంధ్ర ప్రదేశ్ పేరుని కూడా తెలుగునాడుగా మార్చాలని శారని చెబుతారు. ఆలోచనలు చేశారు అని చెబుతారు. ఆ విధంగా అయితే అప్పట్లో చర్చ జరిగింది అని అంటారు. కానీ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉండడంతో అది ప్రతిపాదన దశలో మరీ ముఖ్యంగా ఆలోచన దశలోనే ఉండిపోయింది అని అంటారు. అ. పైగా ఎన్టీఆర్ కాంగ్రెస్ వ్యతిరేక శిబిరంలో ప్రముఖ నాయకుడు. దాంతో ఆయన ప్రతిపాదన అలా ఆగిపోయింది అని గుర్తు చేసుకుంటున్నారు.

**కూటమికి ఆమోదమేనా :**

ఏపీలో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఉంది. తెలుగుదేశం పార్టీ కనుక తలచుకుంటే ఆంధ్ర ప్రదేశ్ పేరు తెలుగు నాడుగా చాలా సులువుగా మారిపోతుంది. పైగా తెలుగు అస్థిత్వానికి ఎంతో విలువ గౌరవం ఇచ్చినట్లు అవుతుంది. ఇక తెలుగుదేశం పార్టీకి కూడా ఇది రాజకీయంగా మేలు చేసేదిగా ఉంటుంది అని అంటున్నారు. తెలుగు నాడు అంటే అందులో తెలుగుదేశం పార్టీ సౌండ్ కూడా ఎంతో బిగ్గరగా వినిపిస్తుంది. అలా బహుళ ప్రయోజనం కూడా సమకూరుతుంది అని అంటున్నారు. తెలుగు నాడు అని పేరు మార్చాలని కూటమి నిర్ణయం తీసుకుంటే అడ్డుకునే వారు కానీ, అభ్యంతరం చెప్పే వారు కానీ ఎవరూ ఉండరని అంటున్నారు పైగా కేంద్రంలో ఎన్ డీయే ప్రభుత్వం ఉంది. వెంటనే ఈ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేస్తుంది. మరి ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుంది అన్నది చూడాల్సి ఉంది.

# ఏపీలో రెడ్డి సామాజిక వర్గం స్ట్రాంగ్ డెసిషన్?!

**ముద్ర న్యూస్:** రెడ్డి సామాజిక వర్గం తీవ్ర అంతర్మథనంతో ఉంది. ఎందుకంటే ఆ సామాజిక వర్గానికి సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేదన్న బాధ వెంటాడుతోంది. ప్రస్తుతం కూటమి అధికారంలో ఉంది. తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యం ఇస్తోంది కానీ.. అగ్ర తాంబూలం లేదన్న ఆవేదన ఉంది. భారతీయ జనతా పార్టీ పై హిందుత్వవాద ముద్ర ఉంది. జనసేన పై కాపు సామాజిక వర్గ ప్రభావం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తే మాత్రం రెడ్డి సామాజిక వర్గం మద్దతు తీసుకొని ఇతర సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తున్నట్లు కనిపిస్తోంది.

**కాంగ్రెస్ తర్వాత వైసీపీ..**

కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్డి సామాజిక వర్గం. అంతలా ఉండేది ఆ పార్టీలో సామాజిక వర్గ ప్రభావం. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న తరుణంలో.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వం కింద రెడ్డి సామాజిక వర్గమంతా పనిచేసింది. దీంతో 2004లో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. 2009లో సైతం రెండోసారి అధికారం చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. దానికి ముమ్మాటికి కారణం రెడ్డి సామాజిక వర్గం మద్దతు. రాజశేఖర్ రెడ్డి మరణంతో రెడ్డి సామాజిక వర్గమంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరింది. ఆ సామాజిక వర్గమంతా జగన్మోహన్ రెడ్డిని ఓన్ చేసుకున్నారు. కానీ తన పాలనలో రెడ్డి వర్గానికి ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయి. దీంతో ఆ సామాజిక వర్గం మొన్నటి ఎన్నికల్లో పార్టీకి సహాయ నిరాకరణ చేసింది.

**జగన్ వైఖరిలో మార్పు లేక..**

అయితే ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు రావడం లేదు. రెడ్డి సామాజిక వర్గం విషయంలో ప్రత్యేక ఆలోచనలు చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో తమకోసం ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వేదికగా ఇందుకు సంబంధించి సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒక ప్రత్యేక అజెండాతో ముందుకు సాగుతూ.. ఎన్నికల సమయానికి కలిసివచ్చే రాజకీయ పార్టీలతో ముందడుగు వేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
02.03.2026 సోమవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఆహార పదార్థాలు**

**పసుపు**
యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండి శరీరంలో వాపులను తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

# ఇరాన్ యుద్ధం భారత్‌కు ఆర్థిక దెబ్బ?



- **చమురు ధరలు పెరుగుదలతో ఆందోళన**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించడంతో అంతర్జాతీయ రాజకీయాల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్ ప్రభుత్వం 40 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించగా దేశంలో రాజకీయ మార్పులు అనివార్యమయ్యాయి. ఈ పరిణామాలు భారతదేశంతో పాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా గణనీయమైన ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.

**చమురు మార్కెట్‌పై ప్రభావం**
ఇరాన్ భౌగోళికంగా కీలక స్థానంలో ఉంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20 శాతం వాణిజ్యం జరుగుతుంది. ప్రస్తుతం ఈ మార్గాన్ని ఇరాన్ మూసివేసే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా జరిగితే చమురు సరఫరా తగ్గిపోవడంతో ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది.
భారతదేశం తన అవసరాల కోసం ఎక్కువ శాతం చమురును దిగుమతి చేసుకుంటుంది. కాబట్టి చమురు ధరలు పెరిగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం సహజం. దీని ప్రభావం రవాణా ఖర్చులు, ఉత్పత్తి వ్యయం పెరగడంలో కనిపిస్తుంది. ఫలితంగా ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది.

**బంగారం, వెండి ధరల పెరుగుదల**
ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు తీవ్రతరమైతే పెట్టుబడిదారులు భద్రమైన ఆస్తుల వైపు మొగ్గు చూపుతారు. అందులో ముఖ్యంగా బంగారం, వెండి ఉంటాయి. ఇప్పటికే ఈ లోహాల ధరలు పెరుగుతున్న ధోరణి కనిపిస్తోంది.
భారతదేశంలో బంగారం కొనుగోలు సంప్రదాయం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ధరలు పెరగడం వల్ల వినియోగదారులకు అదనపు భారంగా మారుతుంది. అయితే పెట్టుబడిదారులకు ఇది లాభదాయకంగా మారే అవకాశం ఉంది.

**స్టాక్ మార్కెట్‌పై ప్రభావం**
అంతర్జాతీయ ఉద్రిక్తతలు పెరిగినప్పుడు స్టాక్ మార్కెట్లు సాధారణంగా అస్థిరతను ఎదుర్కొంటాయి. ముఖ్యంగా చమురు ధరల పెరుగుదల వల్ల ఎయిర్‌లైన్స్, ట్రాన్స్‌పోర్ట్, ఫ్యాక్టరీలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అయితే చమురు ఉత్పత్తి కంపెనీలు, డిఫెన్స్ రంగం కొంత లాభపడే అవకాశం ఉంది. భారత స్టాక్ మార్కెట్ కూడా ఈ పరిణామాల ప్రభావంతో తాత్కాలికంగా ఒడిదుడుకులకు గురయ్యే అవకాశం ఉంది.

**వాణిజ్య మార్గాలపై ప్రభావం**
ఇరాన్‌లో కొత్త నాయకత్వం ఏర్పడే వరకు రాజకీయ అనిశ్చితి కొనసాగవచ్చు. ఈ సమయంలో అంతర్జాతీయ వాణిజ్య మార్గాల్లో ఆలస్యం, అడ్డంకులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా సముద్ర మార్గాల్లో భద్రతా సమస్యలు తలెత్తితే సరకు రవాణా ఖర్చులు పెరిగే ప్రమాదం ఉంది.

**భారత్‌పై సమగ్ర ప్రభావం**
చమురు ధరల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుంది. బంగారం, వెండి ధరలు పెరిగి వినియోగదారులపై భారమవుతుంది. స్టాక్ మార్కెట్‌లో అస్థిరత పెరుగుతుంది. దిగుమతుల ఖర్చు పెరిగి రూపాయి విలువపై ఒత్తిడి పడుతుంది
ఖమేనీ మరణం ఒక రాజకీయ పరిణామం మాత్రమే కాదు.. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపగల కీలక సంఘటనగా మారింది. ముఖ్యంగా ఇరాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగితే చమురు సరఫరా, వాణిజ్య మార్గాలు, పెట్టుబడులపై ప్రభావం మరింతగా పెరుగుతుంది. భారతదేశం వంటి దిగుమతి ఆధారిత దేశాలకు ఇది సవాళ్లను తెచ్చిపెట్టే అవకాశముంది. కాబట్టి ప్రభుత్వం, వ్యాపార సంస్థలు ముందస్తు వ్యూహాలు సిద్ధం చేసుకోవడం అత్యవసరం.

## వైరల్ వీడియోలపై టీటీడీ ఛైర్మన్ స్పష్టత

- **తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని వదిలిపెట్టను**
- **టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు**



తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాలపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుంభకోణాల్లో ఇరుక్కున్న వ్యక్తులే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసత్య ఆరోపణలను ఎదుర్కొనేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
తాను టీటీడీ ఛైర్మన్‌గా నిస్వార్థంగా పనిచేస్తున్నానని.. ఈ పదవి తనకు జీవనోపాధి కాదని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తనను ఈ బాధ్యతకు నియమించిందని, ఆ లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నానన్నారు. తనపై ప్రచారం జరుగుతున్న వీడియోను కొంతవరకు మార్ఫింగ్ చేశారని.. అందులో ఎలాంటి అసభ్యత లేదని ఆయన స్పష్టం చేశారు. వీడియోలో కనిపిస్తున్నవారు తనకు సుదీర్ఘకాలంగా పరిచయం ఉన్న కుటుంబ స్నేహితులేనని చెప్పారు. ఇప్పటికే ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.
అదే సమయంలో తనపై విమర్శలు చేస్తున్న కొందరు నాయకులపై కూడా బీఆర్ నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను రాజీనామా చేయాలని కోరే హక్కు ఎవరికీ లేదని, నిరాధార ఆరోపణలు చేస్తున్న వారిపై అవసరమైతే తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తనపై దుష్ప్రచారం చేయడం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు.
బీఆర్ నాయుడు మాట్లాడుతూ 'సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు. నా పాత ఫోటోలను మార్ఫింగ్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. తనను రాజీనామా చేయమని కోరుతున్న భూమన వ్యాఖ్యలపై కూడా ఆయన స్పందిస్తూ, "నన్ను రాజీనామా చేయమనడానికి మీరెవరు?" అని ప్రశ్నించారు. తాను ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా నిలబడతానని, "తగ్గేదేలేదు" అంటూ స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రత్యర్థి నేతలపై కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "మీ అరాచకాలు ఒకటి, రెండు కావు. అవసరమైతే అన్నీ బయటపెడతా" అంటూ హెచ్చరించారు. తాను టీటీడీకి ఎలాంటి మచ్చ తేలేదని, తన పదవిలో ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేశారు.

## మీరే ఇలా చేయడం బాగోలేదు

- **బుల్డోజర్ సంస్కృతిని అమలు చేయవద్దు**
- **సీఎం రేవంత్‌కు బీవీ రాఘవులు లేఖ**



**ముద్ర డెస్క్ :**
ఖమ్మం కార్పొరేషన్, వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో గత 12 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న సుమారు 700 మంది పేదల ఇండ్లు కూల్చివేశారని, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు కోరారు. ఘటనపై ఆదివారం సీఎంకు లేఖ రాశారు. పోలీసు, రెవెన్యూ సిబ్బంది కలిసి ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. భూదాన యజ్ఞ బోర్డుకు చెందిన భూములని, 2014లోనే ఈ బోర్డు ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి అక్కడి పేదలకు ఇంటి స్థలం కోసం 100 గజాల చొప్పున మంజూరు చేసినట్లు తెలిసిందని పేర్కొన్నారు. కూల్చివేతలో నష్టపోయిన బాధితులకు ప్రస్తుతం సరైన భోజనం, వసతి సౌకర్యాలు కల్పించాని లేఖలో కోరారు.వారికి అదే భూదాన భూముల్లో పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలిపారు. విలువైన భూములనే పేరుతో పేదలను అక్కడి నుండి తొలగించటం సరైంది కాదని పేర్కొన్నారు. శనివారం ఆ ప్రాంత సందర్శనకు వెళ్ళానని, అది యుద్ధంలోనో, భారీ భూ కంపంలోనో నాశనమైనట్లు బీభత్సంగా ఉందని ప్రస్తావించారు. ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉండి బుల్డోజర్ సంస్క[illegible]తిని వ్యతిరేకిస్తున్న మీరు, మీ ప్రభుత్వం ఈ విధంగా పేదల పట్ల అమానుషంగా వ్యవహరించటం దారుణమైన విషయం అని పేర్కొన్నారు. భాదితులకు తాత్కాలిక ఆశ్రయం కల్పించిన అంబేద్కర్ భవన్, టీటీడీసీలలో కూడా, సరైన వసతి, భోజన ఏర్పాట్లు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం లేదని తెలిపారు. అక్కడ ఉన్నవారు అనారోగ్యం పాలవుతున్నట్లు తెలిపారు.

# భానుడి భగభగ

- **రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఎండలు**
- **శనివారం గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,057 మెగావాట్లు నమోదు**
- **ఆదివారం 6,267 మెగావాట్లు నమోదు**
- **ఈ నెలాఖరు నుంచి వడగాలులు**
- **హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ అప్రమత్తంగా ఉండాలి**
- **ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి**




**ముద్ర, తెలంగాణ బ్యూరో :**
తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 8 తర్వాత నుంచే వేడిసెగలు వస్తున్నాయి. మధ్యాహ్నం సమయానికి కాలు బయట పెట్టలేని పరిస్థితి. ఇక రాత్రి వేళల్లో తీవ్రమైన ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు. ఫలితంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగింది. విద్యుత్ వినియోగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. టీజీఎస్‌పీడీసీఎల్ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా గత నెల 28న గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,057 మెగావాట్లు నమోదైంది. తాజాగా ఆ రికార్డు సైతం చెరిగిపోయింది. ఆదివారం చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,267 మెగావాట్లు నమోదైనట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. గత నెల 28న నమోదైన హై పీక్ డిమాండ్ కొన్ని గంటల వ్యవధిలోనే అధిగమించిపోయిందని తెలిపారు. టీజీఎన్‌పీడీసీఎల్ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. రోజురోజుకు ఎండలు మండిపోతుండటంతో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని వెల్లడించారు. అయినా సరే ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిమాండ్ ఎంత పెరిగినా విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా విద్యుత్ అందించేందుకు సంస్థ పూర్తిగా సమాయత్తమై ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, దిశానిర్దేశంతో తెలంగాణ విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే తమ లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేశారు. అందుకు సంస్థ పూర్తిగా సిద్ధంగా ఉందని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ వివరించారు. కాగా, ఈ ఏడాది వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే ఐఎండీ స్పష్టం చేసింది. మార్చి చివరి వారం నుంచి మే వరకు వడగాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

# గల్ఫ్ దేశాల్లో విమాన రాకపోకలకు బ్రేక్..

- **యుద్ధ ఉద్రిక్తతలతో ఎయిర్‌స్పేస్ ల మూసివేత గగనతలం మూసివేత, విమాన ప్రయాణికుల విలవిల**
- **ఎయిర్ పోర్టుల్లో భిక్కుభిక్కుమంటూ భారతీయులు, విదేశీయులు**





మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు మరింత ముదురుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడుల తరువాత గల్ఫ్ ప్రాంతంలో భద్రతా పరిస్థితులు తీవ్రంగా మారాయి. ఈ నేపథ్యంలో యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్ వంటి దేశాలు తమ ఎయిర్‌స్పేస్‌ను పూర్తిగా లేదా పాక్షికంగా మూసివేశాయి. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు సంబంధిత దేశాల అధికారులు తెలిపారు.

**యూఏఈలో పాక్షికంగా ఎయిర్‌స్పేస్ మూసివేత**
యూఏఈ జనరల్ సివిల్ ఏవియేషన్ అథారిటీ (జీసీఏఏ) తాత్కాలికంగా ఎయిర్‌స్పేస్‌ను మూసివేసింది. భద్రతా కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.విమానయాన భద్రత, దేశ గగనతలం రక్షణ అత్యంత ప్రాధాన్యమని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులు తమ ఫ్లైట్ వివరాల కోసం నేరుగా ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని సూచించారు. అవసరమైతే వసతి, సహాయం అందించేందుకు ఎయిర్‌లైన్స్‌కు ఆదేశాలు జారీ చేశారు.

**ఖతార్‌లో పూర్తిగా విమాన రాకపోకల నిలిపివేత**
ఖతార్ సివిల్ ఏవియేషన్ అథారిటీ దేశంలో అన్ని విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. దేశంపై జరిగిన క్షిపణి దాడులను తమ రక్షణ దళాలు అడ్డుకున్నట్లు ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. పరిస్థితి ప్రస్తుతం నియంత్రణలో ఉందని వెల్లడించింది.ప్రజలు అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలని, వదంతులను వ్యాప్తి చేయవద్దని హెచ్చరించారు.

**కువైట్‌లో పూర్తి ఎయిర్‌స్పేస్ మూసివేత**
ప్రాంతీయ భద్రతా పరిస్థితుల కారణంగా కువైట్ కూడా తన ఎయిర్‌స్పేస్‌ను పూర్తిగా మూసివేసింది. ఎప్పుడు తిరిగి ప్రారంభమవుతుందన్నది ఇంకా వెల్లడించలేదు.

**ఇరాన్‌లో పేలుళ్ల తర్వాత పూర్తి మూసివేత**
టెహ్రాన్‌లో వరుస పేలుళ్ల నేపథ్యంలో ఇరాన్ తన గగనతలాన్ని పూర్తిగా మూసివేసింది. కనీసం ఆరు గంటల పాటు అన్ని విమాన సేవలను నిలిపివేసినట్లు ప్రకటించింది.ఇజ్రాయెల్ దాడులు జరిగాయని ఇరాన్ మీడియా నివేదించగా ఇజ్రాయెల్ కూడా ఆపరేషన్‌ను ధృవీకరించింది.

**ఇరాక్‌లో విమాన సేవలు నిలిపివేత**
ఇరాన్‌పై దాడుల నేపథ్యంలో ఇరాక్ కూడా ఎయిర్‌స్పేస్‌ను మూసివేసింది. ఎర్బిల్ అంతర్జాతీయ విమానాశ్రయం సహా అన్ని విమానాల రాకపోకలను నిలిపివేశారు.

**బహ్రెయిన్‌పై క్షిపణి దాడి**
బహ్రెయిన్‌లో కూడా బయట నుంచి క్షిపణి దాడులు జరిగినట్లు అధికారికంగా వెల్లడించారు.
అమెరికా ఐదవ నౌకాదళానికి సంబంధించిన సదుపాయాలపై దాడి జరిగినట్లు తెలిపారు. అత్యవసర చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

**ప్రయాణికులపై భారీ ప్రభావం**
ఈ పరిణామాల వల్ల ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే విమాన మార్గాల్లో ఒకటి తీవ్రంగా ప్రభావితమైంది. యూరప్, ఆసియా, ఆస్ట్రేలియా మధ్య ప్రయాణాలు పెద్ద ఎత్తున మార్పులకు లోనవుతున్నాయి. ప్రధాన ఎయిర్‌లైన్స్ అయిన ఎమిరేట్స్, ఎతిహాద్ ఎయిర్వేస్, ఖతార్ ఎయిర్వేస్ లు తమ విమాన మార్గాలను మార్చుకుంటున్నాయి. దీంతో ప్రయాణ సమయం పెరుగుతోంది.

**విమానాశ్రయాల్లో గందరగోళం**
దుబాయ్, అబుదాబి వంటి ప్రధాన విమానాశ్రయాల్లో వేలాది మంది భారతీయులు, విదేశీ ప్రయాణికులు ఇరుక్కుపోయారు. ఫ్లైట్ క్యాన్సిలేషన్లు, డిలేలు కారణంగా టెర్మినల్స్‌లో భారీ రద్దీ నెలకొంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లో ప్రయాణికులు నేలపై కూర్చుని వేచి చూస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

**భారతీయులకు సూచనలు**
అబుదాబి భారత రాయబార కార్యాలయం కీలక సూచనలు జారీ చేసింది. అవసరం లేని ప్రయాణాలు నివారించాలని.. అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అధికారిక సూచనలను మాత్రమే అనుసరించాలని పేర్కొంది.

**ప్రయాణికులకు సూచనలు**
ప్రస్తుత పరిస్థితుల్లో ప్రయాణికులు తమ ఎయిర్‌లైన్‌ను నేరుగా సంప్రదించాలి. ఫ్లైట్ స్టేటస్‌ను నిరంతరం చెక్ చేయాలి. రీషెడ్యూల్, రీఫండ్ వివరాలు తెలుసుకోవాలి. ట్రావెల్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి

**ప్రస్తుతం ఎయిర్‌స్పేస్ పరిస్థితి**
యూఏఈలో పాక్షికంగా ఎయిర్ స్పేస్ మూసివేశారు.ఇరాన్, ఇరాక్, జోర్డాన్, ఇజ్రాయెల్‌లో పూర్తిగా మూసివేశారు. ఖతార్, బహ్రెయిన్ ప్రమాద పరిస్థితుల్లో ఆపరేషన్లు నిలిపివేశారు.

**పరిస్థితి ఉద్రిక్తం..**
మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నాయి. పరిస్థితి వేగంగా మారుతోంది. మరిన్ని దేశాలు కూడా భద్రతా చర్యల భాగంగా విమాన సేవలను నిలిపివేసే అవకాశం ఉంది.ప్రయాణికులు తాజా సమాచారం కోసం అధికారిక వనరులను మాత్రమే అనుసరించాలని నిపుణులు సూచిస్తున్నారు.

సమగ్ర సమాచార పత్రిక
# ముద్ర
02.03.2026 సోమవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



**ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఆహార పదార్థాలు**


**చేపలు**
ఓమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఉండి గుండె, మెదడు ఆరోగ్యానికి మంచివి. కండరాలకు బలం ఇస్తాయి.



## జింబాబ్వేపై దక్షిణాఫ్రికా జయభేరి..

- అజేయంగా సెమీస్‌లోకి

పొట్టి ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా దూకుడు కొనసాగుతోంది. నాకౌట్ దశలో భారత్, వెస్టిండీస్‌పై గెలిచిన సఫారీలు.. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జింబాబ్వేపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి సెమీఫైనల్‌కు అజేయంగా చేరుకున్నారు.
153 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు దిగిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. క్వింటన్ డికాక్ ఖాతా తెరవకుండానే వెనుదిరగగా, ఎడెన్ మర్‌క్రమ్ కూడా నిలదొక్కుకోలేకపోయాడు. 18 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయినా డెవాల్డ్ బ్రెవిస్ 41 పరుగులతో దూకుడుగా ఆడి జట్టును గాడిలో పెట్టాడు. డేవిడ్ మిల్లర్ 22 పరుగులు చేశాడు.
బ్రెవిస్ ఔటైన తర్వాత జార్జ్ లిండే (30 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్ (21 నాటౌట్)లు ఆచితూచి ఆడుతూ అర్ధశతక భాగస్వామ్యంతో జట్టును విజయతీరాలకు చేర్చారు. 17.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేధించారు.
ఇక ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 153 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు త్వరగా వెనుదిరిగినా కెప్టెన్ సికిందర్ రజా 74 పరుగులతో పోరాడాడు. చివర్లో కొంత వేగం పెంచడంతో జింబాబ్వే పోటీదారుని ముందు సాధ్యమైన లక్ష్యాన్ని ఉంచగలిగింది. అయితే దక్షిణాఫ్రికా సమతూక ప్రదర్శనతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుని సెమీస్ సమరానికి సన్నద్ధమైంది.







## "ఛేజింగ్ మాకు అనుకూలం"

- సూర్యకుమార్ యాదవ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 సూపర్8 దశలో వెస్టిండీస్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ గెలిచిన తర్వాత టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన నిర్ణయాన్ని ఇలా వివరించాడు: "మేం ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ పిచ్ మంచి స్థితిలో ఉంది. ఈడెన్ గార్డెన్స్ సాధారణంగా లక్ష్యాన్ని ఛేజ్ చేయడానికి అనుకూలంగా ఉంటుంది. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ బ్యాటింగ్‌కు మరింత సహకరించే అవకాశం ఉంది. పైగా ద్యూ ఫ్యాక్టర్ కూడా ప్రభావం చూపవచ్చు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం."
జట్టులో మార్పుల గురించి మాట్లాడుతూ, "మా విన్నింగ్ కాంబినేషన్‌ను మార్చలేదు. గత మ్యాచ్‌లో మేము మూడు విభాగాల్లోనూ బాగా రాణించాం. అదే జోరును కొనసాగించాలని చూస్తున్నాం," అని తెలిపాడు.
డ్రెస్సింగ్ రూమ్ వాతావరణంపై స్పందిస్తూ, "కొంచెం ఒత్తిడి ఉండటం సహజం. అలాంటి టెన్షన్ లేకపోతే మ్యాచ్‌లో ఆసక్తి ఉండదు. మేం ఆ ఒత్తిడిని ఆస్వాదిస్తూ మంచి క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాం," అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు.

## మరో ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కు హైదరాబాద్ ఆతిథ్యం

- **మార్చి 8 నుండి మహిళల హాకీ వరల్డ్ క్వాలిఫైయింగ్ టోర్నమెంట్**
- **మెగా ఈవెంట్ కు ఆదిత్యం ఇవ్వనున్న గచ్చిబౌలి హాకీ స్టేడియం**

మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ 2026కు ఆతిథ్యం ఇవ్వనున్న హైదరాబాద్క్రీడా రంగంలో దేశంలోనే అత్యంత చురుకైన నగరంగా పేరుగాంచిన హైదరాబాద్ మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ క్రీడా వేడుకకు వేదిక కానుంది. F□d□ration Internationale de Hockey (FIH) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ 2026 టోర్నమెంట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి Revanth Reddy గారి దూరదృష్టి నాయకత్వంలో క్రీడాశాఖ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించబడింది.
ఈ పోటీలు మార్చి 8 నుండి 14, 2026 వరకు హైదరాబాద్‌లోని నూతనంగా పునర్నిర్మించబడిన Gachibowli Hockey Stadium లో జరుగనున్నాయి.

**పాల్గొనే జట్లు**
ఈ క్వాలిఫయర్స్‌లో మొత్తం ఎనిమిది దేశాల జట్లు పాల్గొంటున్నాయి:
భారత్
ఆస్ట్రియా
ఇంగ్లాండ్
ఇటలీ
కొరియా
స్కాట్లాండ్
ఉరుగ్వే
వేల్స్
ఈ టోర్నమెంట్ 2026 మహిళల హాకీ వరల్డ్ కప్‌కు అర్హత సాధించేందుకు కీలక పాత్ర పోషించనుంది.

**అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు**
Sports Authority of Telangana ఆధ్వర్యంలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి. స్టేడియంలో:
అంతర్జాతీయ ప్రమాణాల ఆస్ట్రో టర్ఫ్
ఆధునిక సదుపాయాలు
అత్యున్నత భద్రతా ఏర్పాట్లు
క్రీడాకారులు మరియు అధికారుల కోసం ప్రీమియం వసతి
అందుబాటులో ఉంచబడ్డాయి.
అలాగే Hockey India, F□d□ration Internationale de Hockey ప్రతినిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వంలోని పలు శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**జట్ల రాక**
భారత జట్టు, ఇంగ్లాండ్, స్కాట్లాండ్ మరియు ఉరుగ్వే జట్లు ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్నాయి. అన్ని జట్లకు అంతర్జాతీయ ప్రమాణాల వసతి మరియు ప్రపంచ స్థాయి సదుపాయాలు కల్పించబడ్డాయి.

**తెలంగాణ సంస్కృతి పరిచయం**
ఈ టోర్నమెంట్ సందర్భంగా నగరానికి విచ్చేసే క్రీడాకారులు మరియు అంతర్జాతీయ ప్రతినిధుల కోసం ప్రత్యేక వారసత్వ పర్యటనలు, వినోద కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని పరిచయం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయి.

**క్రీడాభివృద్ధికి తెలంగాణ కట్టుబాటు**
రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ఇస్తున్న ప్రాధాన్యత వలన తెలంగాణలో అనేక జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మహిళల హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ 2026 నిర్వహణతో హైదరాబాద్ మరోసారి ప్రపంచ క్రీడా పటంలో తన స్థానాన్ని మరింత బలపరుచుకోనుంది.
ఈ సందర్భంగా అన్ని జట్లు, అధికారులు, అభిమానులను తెలంగాణ ప్రభుత్వం హృదయపూర్వకంగా స్వాగతిస్తోంది.






## అలీసా హీలీకి ఘన వీడ్కోలు...
# శతకంతో ముగిసిన కెరీర్



ఆస్ట్రేలియా మహిళా జట్టు కెప్టెన్ అలీసా హీలీ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికింది. పదహారేళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని ఆమె చిరస్మరణీయంగా ముగించింది. స్వదేశంలో భారత్‌తో జరిగిన వన్డే సిరీస్ తన కెరీర్‌లో చివరిదని ముందుగానే ప్రకటించిన హీలీ, ఆఖరి మ్యాచ్‌లో 158 పరుగుల అద్భుత శతకంతో జట్టును గెలిపించి 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.
ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్‌కీపర్ ఇయాన్ హీలీ మేనకోడలైన ఆమె 19 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టింది. 2010లో న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడిన హీలీ, వికెట్‌కీపర్‌గా మరియు దూకుడు ఓపెనర్‌గా జట్టులో కీలక స్థానాన్ని సంపాదించింది. మూడేళ్ల క్రితం కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి జట్టును విజయాల బాట పట్టించింది. మేగ్ లానింగ్ రిటైర్మెంట్ తర్వాత నాయకత్వం స్వీకరించిన హీలీ సారథ్యంలో ఆస్ట్రేలియా యాషెస్‌లో ఇంగ్లండ్‌పై 16-0 ఆధిక్యంతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఆమె నాయకత్వంలో జట్టు టీ20 ప్రపంచకప్‌లో, భారత్‌లో జరిగిన వన్డే వరల్డ్‌కప్‌లో సెమీఫైనల్‌కు చేరింది. తన కెరీర్‌లో 162 టీ20లు, 126 వన్డేలు, 11 టెస్టులు ఆడిన హీలీ టీ20ల్లో వికెట్ల వెనుక 126 మందిని ఔట్ చేసింది.
వీడ్కోలు ప్రకటిస్తూ హీలీ భావోద్వేగానికి లోనైంది. దేశానికి ప్రాతినిధ్యం వహించడం తన జీవితంలో గొప్ప గౌరవమని పేర్కొంది. అయితే గతంలో ఉన్న పోరాట స్ఫూర్తి తగ్గిందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సహచరులతో గడిపిన క్షణాలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పింది. ఇటీవల మహిళల ప్రీమియర్ లీగ్ వేలంలో తనకు అవకాశాలు రాకపోవడం ఆమెకు నిరాశ కలిగించినట్లు సమాచారం. అయినప్పటికీ మహిళా క్రికెట్‌పై ఆమె వేసిన ముద్ర చెరగనిది. క్రికెట్ ఆస్ట్రేలియా సీఈఓ టాడ్ గ్రీన్‌బెర్గ్ ఆమెను ఆల్‌టైమ్ గ్రేట్‌లలో ఒకరిగా అభివర్ణిస్తూ ప్రశంసలు కురిపించారు.

సమగ్ర సమాచార పత్రిక
ముద్ర
02.03.2026 సోమవారం, హైదరాబాద్
www.mudranews.in | @mudranews



## ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఆహార పదార్థాలు

### నీరు, కొబ్బరి నీళ్లు



శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి టాక్సిన్లను బయటకు పంపిస్తాయి. శక్తిని నిలబెట్టడంలో సహాయపడతాయి.

# 'పెద్ది'పై అంచనాలు పెంచేస్తున్న రాంచరణ్..

రాంచరణ్ హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో స్పోర్ట్స్ నేపథ్యంతో రూపొందుతున్న ఈ యాక్షన్ డ్రామా నుంచి ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి' పాట మంచి స్పందన అందుకుంది. ఇప్పుడు రెండో సింగిల్ 'రై రై రా రా'ను విడుదల చేయడానికి మేకర్స్ సిద్ధమయ్యారు. ఇదిలా ఉండగా, రాంచరణ్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ వీడియో అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. స్టూడియోలో డబ్బింగ్ చెబుతున్న దృశ్యాలను పంచుకోగా, దర్శకుడు బుచ్చిబాబు సాన ఆయనకు డైలాగ్‌లను వివరించడం కనిపిస్తోంది. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచుతోంది.
పాన్ ఇండియా స్థాయిలో రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'పెద్ది' 2026 ఏప్రిల్ 30న థియేటర్లలో విడుదల కానుంది.



# కురుక్షేత్రాన్ని తలపించే క్లైమాక్స్‌తో ఎస్‌వైజీ..

- **భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరణ**

యాక్షన్ ఘట్టాలతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతున్న 'ఎస్‌వైజీ (సంబరాల ఏటిగట్టు)' చిత్రానికి సంబంధించి క్లైమాక్స్ షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కురుక్షేత్ర యుద్ధాన్ని గుర్తు చేసే స్థాయిలో పతాక సన్నివేశాలను మలుస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.
సాయిదుర్గా తేజ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి రోహిత్ కె.పి దర్శకత్వం వహిస్తున్నారు. కథానాయికగా ఐశ్వర్య లక్ష్మి నటిస్తున్నారు. 'హనుమాన్'తో విజయాన్ని అందుకున్న నిర్మాతలు కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు.
ప్రస్తుతం 35 రోజులపాటు సాగే భారీ క్లైమాక్స్ షెడ్యూల్ కొనసాగుతోంది. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో యుద్ధభూమిని తలపించేలా ఈ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం చిత్రంలో 18 యాక్షన్ ఎపిసోడ్‌లు ఉంటాయని, స్టంట్ కొరియోగ్రాఫర్ కెవిన్ పర్యవేక్షణలో వాటిని తెరకెక్కిస్తున్నారని సమాచారం.
ఈ సినిమాలో సాయిదుర్గా తేజ్ కొత్త లుక్‌లో కనిపించనున్నారు. తన కెరీర్‌లో సవాలుతో కూడిన పాత్ర ఇదేనని చిత్రబృందం పేర్కొంది. తెలుగుసహా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# కుటుంబ సమస్యల్లో విజయ్...

- **తండ్రిని అన్‌ఫాలో చేసిన జేసన్ సంజయ్**

తమిళ స్టార్ హీరో, టీవీకే అధినేత వ్యక్తిగత జీవితం మళ్లీ చర్చకు వచ్చింది. భార్య సంగీతతో విభేదాలు తీవ్రరూపం దాల్చినట్లు గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. విడాకుల కోసం ఆమె కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం.
ఈ నేపథ్యంలో మరో పరిణామం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ కుమారుడు తన తండ్రిని ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేసినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో కుటుంబంలో విభేదాలు మరింత పెరిగాయా అన్న చర్చ మొదలైంది.
సంగీత చేసిన ఆరోపణలకు ఈ చర్యకు సంబంధం ఉండొచ్చని కొందరు భావిస్తున్నారు. అయితే ఈ వ్యవహారంపై కుటుంబ సభ్యుల నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ ఇప్పటివరకు స్పందించలేదు. దీంతో ఈ అంశంపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి.



# దుబాయ్‌లో చిక్కుకున్న సోనాల్ చౌహాన్..

- ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి

ఇంటర్నెట్ డెస్క్: బాలీవుడ్ నటి సోనాల్ చౌహాన్దు బాయ్‌లో చిక్కుకుపోయారు. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా పలు అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో భారత్‌కు తిరుగు ప్రయాణం సాధ్యంకాక ఆమె అక్కడే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.
ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా ప్రధానమంత్రి ను ట్యాగ్ చేస్తూ సహాయం కోరారు. ప్రస్తుతం పరిస్థితులు అనిశ్చితంగా ఉన్నాయని, సురక్షితంగా స్వదేశానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
, వ్యక్తిగత విరామయాత్ర కోసం కొన్ని రోజుల క్రితం ఆమె దుబాయ్‌కు వెళ్లారు. అయితే మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరగడంతో విమాన రాకపోకలు నిలిచిపోయాయి.
ఇక భారత బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు కూడా దుబాయ్ విమానాశ్రయంలోనే చిక్కుకుపోయినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నదిపై ఆసక్తి నెలకొంది.



# ఇంట్లో వాళ్ల ముందే లవ్ ప్రపోజల్

- ఆసక్తికర ఘటన చెప్పిన మానస వారణాసి

మోడలింగ్ రంగంలో మంచి గుర్తింపు సంపాదించిన తర్వాత సినీ పరిశ్రమలో అడుగుపెట్టిన మానస వారణాసి, మిస్ ఇండియా కిరీటాన్ని అందుకుని ప్రత్యేక గుర్తింపు పొందారు. అనంతరం దేవకీ నందన వాసుదేవ చిత్రంతో తెలుగుతెరకు పరిచయమయ్యారు. ఇటీవల విడుదలైన కపుల్ ఫ్రెండ్లీ సినిమాలో కథానాయికగా నటించి విజయాన్ని అందుకున్నారు. ఈ చిత్రంతో నటిగా ఆమెకు మంచి గుర్తింపు లభించింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన చిన్ననాటి సంఘటనను గుర్తు చేసుకున్నారు. వేసవి సెలవులు వస్తే అమ్మమ్మ ఇంటికి వెళ్లడం అలవాటుగా ఉండేదని చెప్పారు. ఒకసారి అలాంటి సమయంలో ఇంట్లో ఉండగా ఓ యువకుడు తలుపు తట్టాడని వివరించారు. తలుపు తీసిన అమ్మమ్మ ముందు అతడు పుష్పగుచ్ఛంతో నిలబడి, 'మీ మనవరాలు నాకు చాలా ఇష్టం. ఆమెను పెళ్లి చేసుకుని బాగా చూసుకుంటాను' అని చెప్పాడని తెలిపారు. ఆ ఘటన తనకు అప్పట్లో ఆశ్చర్యం కలిగించిందని, తరువాత సరదాగా తీసుకున్నానని చెప్పారు. తన జీవితంలో ఇలాంటి విచిత్రమైన ప్రపోజల్స్ కూడా ఎదురయ్యాయని వెల్లడించారు.

